ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

సెప్టెంబర్ 18, 2005

Entered



క్యాండిల్స్‌తో మందిరం
నేర్చుకుందాం రా...

నూతన్ ప్రసాద్
సినిమా కబుర్లు...



అయ్యయ్యో...
జేబులో పెన్ను పోయె...



ఇంజనీరింగ్ పాఠాలకు
థర్డ్ బెల్

హ్యాపీ బర్త్ డే

(18.9.2005 నుంచి 24.9.2005 వరకు)

కె. శ్రీయుత
2సం॥, 18.9.2003
నాగమణి-సురేష్
అంబేద్కర్‌నగర్-గుంటూరు

చిన్ని తల్లి
2సం॥, 19.9.2003
నాగమణి-అబ్బులు
బలుసులపేట-తూ॥గో॥

ఎమ్. ఉషశ్రీ
1సం॥, 19.9.2004
విజిత-నర్సిమ్హాచారి
మిర్యాలగూడ-నల్లగొండ

లక్ష్మీనాగ హారిక
3సం॥, 21.9.2002
కోమలి-కాశేశ్వరరావు
గురజాల-గుంటూరు

దినేష్
6సం॥, 22.9.1999
సునీత-గోపి
అంతర్వేది-తూ॥గో॥

ధరణి
3సం॥, 21.9.2002
అనూరాధ-కోటేశ్వరరావు
బాలానగర్-హైదరాబాద్

రాయుడు
6సం॥, 21.9.1999
పద్మకుమారి-సోమనాథ్‌బాబు
కృష్ణలంక-విజయవాడ

ప్రవళిక-అనూరాధ
5సం॥,22.9.2000-4సం॥,22.9.2001
నాగమణి-సూర్యం
కొత్తూరు-విశాఖ

బి. భార్గవ
1సం॥, 22.9.2004
సన్యాసమ్మ-రమణ
జామి-విజయనగరం

పి. షాదాన్
1సం॥, 23.9.2004
ఆయిషా-అయూబ్‌ఖాన్
కదీం-అనంతపురం

శ్రావణి
1సం॥, 24.9.2004
విజయ-దొరబాబు
ఖమ్మం

ఎస్. మణిదీప
4సం॥, సెప్టెంబర్-2001
సరిత-నగేష్
పులిమామిడి-రంగారెడ్డి

పి. హేమసాయిదేవి
2సం॥, 21.9.2003
సత్యవాణి-నారాయణరాజు
జువ్వలపాలెం-ప॥గో॥

ఎ. వెంకట శ్రీరామ్
2సం॥, 19.9.2003
నాగలక్ష్మి-వెంకటరామరావు
గన్నవరం-కృష్ణా

జె. పవన్‌కుమార్
1సం॥, సెప్టెంబర్-2004
పల్లవి-పవన్‌కుమార్
కర్నూలు

జయశ్రీ
1సం॥, సెప్టెంబర్-2004
సుజాత-జయరాజు
కూకట్‌పల్లి-హైదరాబాద్

బి. సౌమిత్ర
4సం॥, సెప్టెంబర్-2001
రాజేశ్వరి-మల్లిఖార్జునరావు
నర్సీపట్నం-విశాఖ

కె. యశ్వంత్(బోసు)
4సం॥, 23.9.2001
అరుణ-అనంతరావు
పలగర-విజయనగరం

చంద్రవదన్
3సం॥, 23.9.2002
భవానీశంకరి-పవన్‌కుమార్
బుచ్చిరెడ్డిపాలెం

ఎస్.కె. కుమారి
10సం॥, 20.9.1995
ప్రేమలత-సన్యాసిరావు
విరాట్‌నగర్-విశాఖపట్నం

అభిషేక్
2సం॥, సెప్టెంబర్-2003
అనూరాధ-సత్యనారాయణ

జి. మానస
1సం॥, సెప్టెంబర్-2004
రేణుక-శేఖర్
తాళ్ళపల్లి-రంగారెడ్డి

ఎస్. నాని
2సం॥, సెప్టెంబర్-2003
జయలక్ష్మి-పరమేశ్‌యాదవ్
రామగిరి-నల్లగొండ

మంజీత్‌బాల
4సం॥, సెప్టెంబర్-2001
సరస్వతి-శ్రీహరి
కొల్లాపూర్-మ॥నగర్

హరీశ్వరి
1సం॥, సెప్టెంబర్-2004
అన్నపూర్ణ-శ్రీరాములు
డోన్-కర్నూలు

మన అతిథి గురించి...

పేరు	: వాసిరెడ్డి సీతాదేవి
పుట్టిన ఊరు	: గుంటూరు జిల్లా చేబ్రోలు
విద్య	: చిన్నప్పుడు చదివింది 5వ తరగతే అయినా జీవితాన్ని వెతుక్కుంటూ, కట్టుబాట్లు తెంచుకుంటూ మద్రాసులో ఎంఏ చదివారు.
నచ్చిన వ్యక్తి	: రచయిత ప్రేమ్‌చంద్
నచ్చని అంశం	: డబ్బుదాహం

డబ్బు సంస్కృతి పోవాలి

ఈ రోజున అన్నింటా డబ్బు సంస్కృతి రాజ్యమేలుతోంది. అన్ని క్షేత్రాలను ఈ డబ్బు అనేది శాసిస్తోంది. సమాజంలో ఉత్పత్తి వినిమయం కోసం ఈ డబ్బుని మనుషులే సృష్టించారు. మనుషులు సుఖంగా ఉండటానికే ఇది ఉపయోగపడాలి. కానీ ఈనాడది మనుషులను కీలుబొమ్మల్ని చేసి ఆడిస్తోంది. విలువలన్నీ పతనమైపోయేలా చేస్తోంది. డబ్బు దాహం ఎక్కువై మానవవిలువలన్నీ దారుణమైపోతున్నాయి. గ్లోబలైజేషన్ వచ్చాక మరింత విషమయం అయిపోతున్నాయి. మానవుల్లో మానవీయత గ్లోబల్‌విజన్‌గా విస్తరించాల్సిందిపోయి కుంచించుకుపోతోంది. దేశాలన్నీ దగ్గం కొచ్చేశాయంటున్నారు. కానీ మనిషి మనిషి మధ్య దూరం అపరిమితంగా పెరిగిపోయింది. యువతరం కెరీర్... కెరీర్... కెరీర్ అని పరుగులపందెంలో పడిపోయారు. తల్లిదండ్రులను కూడా పట్టించుకోవడంలేదు.

ఒకప్పటి సమిష్టి కుటుంబాలుండక పోవచ్చు. కానీ తల్లీ తండ్రీ బరువనుకోవడం, కుటుంబంలో ఉండాల్సిన అనుబంధాలు లేకపోవడం బాధాకరం. ఎవరెటువైపెళుతున్నారో తెలియకుండా అయిపోతోంది. డెబ్బై ఏళ్లవాళ్లకు కూడా డబ్బు దాహం ఎక్కువైపోవడం ఈ డబ్బు సంస్కృతి విలయతాండవాన్ని తెలియజేస్తోంది.

మనదంటూ ఉండిన వెనుకటి సంస్కృతిలో కుటుంబం అనేది కొనసాగాలి. ఎటాచ్‌మెంట్ అనేది లేకపోతే మానవీయ విలువలుండవు. అభివృద్ధనేది సామాన్యుడికి కూడా అందాలి. కష్టపడేవారికి ఇంత తిండి దొరకకపోతే దాన్ని అభివృద్ధి అని ఎలా అంటాం చెప్పండి!

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్‌పాయింట్ 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
నేర్చుకుందాం..రా! ... 7
క్యాంపస్ చాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

సీరియల్ 11
మాధవి



ఇంకా,,,

మనసా తెలుసా 3
తొలిచూపులోనే...

ఎన్నికలొచ్చేస్తున్నాయ్...జాగ్రత్త...!
కథ ... 18

ఆరోగ్యం ... 17
పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
అవీ... ఇవీ 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

అక్షరాలా నిజం

"ఈ వారం అతిథి" శీర్షికలో సినారే మాటలు మమ్మల్ని స్పందింపజేశాయి. "స్వాభిమాన రహితంగా జీవించే సమాజం జీవచ్ఛవం" అని ఆయన చెప్పిన మాటలక్షరాలా నిజం. మాతృభాషలో మాట్లాడడం, దాన్ని అధ్యయనం చేయడం నేటి యువతలో తగ్గిపోతోందన్న సంగతి నిత్యసత్యం. పరాయిపాలన వైదొలిగి యాభైఏళ్లుదాటినా ఇంగ్లీషు భాష ఇప్పటికీ మనపై దాని ప్రభావాన్ని చూపుతుండడం ఆశ్చర్యకరం. నైతికంగానూ, భాషా విషయం గానూ నెలకొన్న ఈ పరిస్థితికి స్వస్తి చెప్పడానికి రచయితలు, కవులు, పండితులు, మేధావులు తగిన పరిష్కారాన్నాలోచించాలి. తెలుగు సినిమాలకు ఇంగ్లీషు పేర్లు పెట్టడం వల్ల మన తెలుగు సంస్కృతికి భంగం వాటిల్లుతోంది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలుట్టిపడే కథలతోనూ, పాటలతోనూ రూపొందించే సినిమాలు నిర్మించే సాంకేతిక నిపుణులు, దర్శక నిర్మాతలు... నూతనతరంలో పుట్టాలి!!

జె. సుధాకర రావు, కాకినాడ



ఆలోచింపజేసేట్లుగా...

"అట్టమీది కథ" "ఈ పురుగులు... రైతు మిత్రులు" చాలా బాగుంది. రసాయనిక మందుల ప్రభావంతో భూమి నిస్సారమౌతోంది. అంతేగాక వీటి వాడకం పంటకుపయోగపడే పురుగులను చంపేస్తోందని వివరించిన తీరు మమ్మల్నాలోచింపజేసింది. తెంగ్లీషు, నేర్చుకుందాం రా, ఇంటిసంగతులు, టర్నింగ్ పాయింట్ ముఖ్యంగా జోక్సు ప్రతిమదినీ అలరిస్తున్నాయి. రంగులమయంగా, ఆహ్లాదకరంగా పలకరించే హ్యాపీ బర్త్‌డే శీర్షిక ఈ పత్రికకే ఎసెట్ అంటే అతిశయం కాదు.

ఆర్. రాజావల్లి, హిమకుంట్ల, పులివెందుల.

మేలుచేసేవీ ఉంటాయి

ఈ వారం "స్నేహ"లోని "అట్టమీది కథ" "ఈ పురుగులు...రైతు మిత్రులు" చాలా బాగుంది. పురుగులు అనగానే ముఖం చిట్లించి అసహ్యించుకోవడం వాస్తవమే. వీటిలో మేలు, కీడు చేసే పురుగులుంటాయని వివరించారు. "ఈ వారం అతిథి" శీర్షికలో స్వాభిమానం "సభ్యలక్షణం... అభిమానం దూర్తలక్షణం" అంటూ ప్రారంభించడం, "నైతిక విషయాల్లోనూ మన సమాజంలో విశృంఖలత్వం చోటుచేసుకుంటోంది"అంటూ ముగించడం చాలా బాగుంది.

సిరిపురపు రామకోటేశ్వరరావు, ఎనికేపాడు

ఎంతగానో అలరించింది

"క్యాంపస్ ఛాట్" ఈ వారం కూడా మమ్మల్నెంతగానో అలరించింది. "ఆలస్యం" గురించి వివరించడం చాలా బాగుంది. ఈ శీర్షికలు మాలాంటి వారికెంతో ఉపయోగపడతాయి. ఇంజనీరింగ్ విద్యార్థులమైన మేం క్లాసులకెప్పుడూ ఇన్‌టైంకే వెళతాం. కొద్దిమంది మాత్రం ఆలస్యంగా వస్తారు. కేవలం మేకప్పుకు, డ్రెస్సులకు మాత్రమే విలువిస్తారు. ఎంతమంది మధ్యలో ఉన్నా, ఎక్కడ చదువుకున్నా మన లక్ష్యాన్ని మరిచిపోకూడదని ఇందులో బాగా వివరించారు.

జె. శ్రావణి, డి శ్రీవాణి ఎస్.సి. ఎన్. అనుష్క, ఎన్. అనుష్క, పాల్వంచ

సమయోచితంగా...

"స్నేహ" విజ్ఞానదాయకంగా నడిపిస్తున్న మీ ఆలోచనలు అద్భుతం! ఇంటిసంగతులు శీర్షికలో ప్రచురితమైన "పుస్తకాల పురుగు పేపర్లు చిరుగు"లో రచయితకు కావలసిన లక్షణాన్ని రూపుదిద్దుతూ సమయోచితంగా ప్రచురించారు. వెయ్యివాక్యాలు చదివితే గానీ ఒక్క వాక్యం రాసే సాహసం చేయలేమని తెలుసుకుని, రచయిత కావాలన్న ఆశ తాపత్రయం బాచి గారి హృదయంలో బలంగా నాటుకుపోయింది. 'చదువు విజ్ఞానాన్ని పెంచాలి, శ్రమను తగ్గించాలి, అంతేగానీ ఈ చెమటలు పుట్టించే విజ్ఞానం ఎందుకండీ బాబూ!' అని శారద విసుక్కున్న తీరు ఆసక్తి రేకెత్తించింది.

కర్రా వరప్రసాద్, యలమర్రు కండ్రిక

బాగా నచ్చాయి

ఈ వారం "స్నేహ"లోని అన్ని అంశాలూ చదివాను. హ్యాపీ బర్త్‌డే, రుచి శీర్షికలు చాలా బాగా నచ్చాయి. వంటకాలు చేసుకుని తిన్నాం. ఇలాంటి శీర్షికలు మాకు ప్రతివారమూ అందిస్తున్నందుకు మీకు కృతజ్ఞతలు.

రాగిణి, కొత్తగూడెం

మహామంచివి...

హత్యతో మొదటి ప్రపంచ యుద్ధం రావడం విచారకరం. రైతుమిత్రులు ఈ పురుగులు మహామంచివి. తద్విరుద్ధంగా ఈగలు బహుపరాక్ అన్న వ్యాసం బాగుంది. గ్రహాంతర వాసులెలా ఉంటారు చాలా ఉపయోగకరంగా ఉంది. "హ్యాపీ బర్త్‌డే" చాలా బాగుంది.

వాస్తు రామచంద్ర, రాంజా నగర్, నెల్లూరు

బాలల కథ లేకపోవడం...

ఈవారం జోక్స్, కార్టూన్స్, బాగున్నాయి. "దిష్టిబొమ్మలకొలువు" కథ ఇతివృత్తం చాలా బాగుంది. ఒక కొడుకు తండ్రిని ప్రశ్నలడగగా జవాబు చెప్పిన తండ్రి పాత్ర చాలా బాగా మలిచారు. "ఓ ఊరికథ" పేజీలో బిలం గ్రామం చరిత్రను తెలియజేసినందుకు మాకెంతో ఆనందంగా ఉంది. ఈ వారం బాలల కథ లేకపోవడం నిరాశ కలిగించింది.

కొప్పుల కాశీ విశ్వేశ్వర రావు, మర్రిపాలెం

మనసా... తెలుసా?

"తొలిచూపులోనే ప్రేమించడం" అన్నది చాలా కేసుల్లో ఒక మిథ్య. తాత్కాలికంగా మన అవసరాలను తీర్చుకోవటానికి పెట్టుకునే అందమైన పేరిది. అయితే కొందరి విషయంలో ఇది నిజం కావొచ్చు. అంతవరకూ ప్రేమించాలన్న ఆలోచనే లేని ఓ వ్యక్తి... హఠాత్తుగా ఓ అమ్మాయిని చూడగానే...ప్రేమలో పడిపోవచ్చు. అయితే...అతను తొలిచూపులోనే ప్రేమలో పడ్డడా? లేక ఆమెను వలలో వేసుకోవటానికి ఈ పదాన్నరువు తెచ్చుకున్నాడా? అన్నది వెంటనే తేల్చి చెప్పలేం.

హిప్నో కమలాకర్

కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్,

ఫోన్ : 9849130141

తొలి చూపులోనే......

ఈ మధ్యకాలంలో ప్రేమ విషయం ఏమిటో తేల్చేందుకు పలు పరిశోధనలు చేస్తున్నారు. అనేక రకాల శాస్త్రీయ కోణాల్లోంచి ఈ అంశాన్ని చూస్తున్నారు. ఈ నేపధ్యంలో మనం మానసికవేత్తల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రేమ,అనురాగం విషయాలకు సంబంధించినంత వరకూ, మానసికవేత్తలు పరాజయం పొందారు. హార్లో అనే ఆయన "మాకు తెలిసింది బాగా తక్కువ, మాకన్నా కవులు, రచయితలే ప్రేమ గురించి ఎక్కువ రాశారు." అంటాడు.

అందంగా కన్పించటమన్నది, మగవారికన్నా, ఆడవాళ్ళకే ఎక్కువ అవసరం. మగవారి విషయంలో అందం కన్నా, ఉద్యోగం, ఆర్థిక విజయం ఎక్కువగా పట్టించుకోవల్సిన అంశాలు. సాధారణంగా ఆడవాళ్లు డేటింగ్‌లో లాయర్లు, డాక్టర్లను మాత్రమే ఎంచుకుంటారని ఇతర దేశాలు నిర్వహించిన సర్వేలలో తేలింది. సామాజికవేత్తల పరిశీలనల్లో బయటపడిన కొన్ని ముఖ్యమైన అంశాలనిప్పుడు తెలుసుకుందాం.

"తొలిచూపులోనే ప్రేమించడం" అన్నది చాలా కేసుల్లో ఒక మిథ్య. తాత్కాలికంగా మన అవసరాలను తీర్చుకోవటానికి పెట్టుకునే అందమైన పేరిది. అయితే కొంధరి విషయంలో ఇది నిజం కావొచ్చు. అంతవరకూ ప్రేమించాలన్న ఆలోచనే లేని ఓ వ్యక్తి... హఠాత్తుగా ఓ అమ్మాయిని చూడగానే...ప్రేమలో పడిపోవచ్చు. అయితే...అతను తొలిచూపులోనే ప్రేమలో పడ్డడా? లేక ఆమెను వలలో వేసుకోవటానికి ఈ పదాన్నరువు తెచ్చుకున్నాడా? అన్నది వెంటనే తేల్చి చెప్పలేం. కెనడాలో ఓ యూనివర్సిటీ చేసిన సర్వే ప్రకారం కొన్ని ఆశ్చర్యకరమైన సంగతులు బయటపడ్డాయి.

1. పొంకమున్న అమ్మాయిలనే మగపిల్లలిష్టపడతారనేది అబద్ధం.

2. కాలేజీ వయసుగల అమ్మాయిలు, మగవారి కన్నా ఎక్కువగా ప్రేమలో పడతారు. అయితే ఈ వయసులోని మగపిల్లలు త్వరగా బయటపడతారు.

3. ప్రేమ వ్యవహారం దెబ్బతిన్నపుడు మగవాళ్లెక్కువ కాలం ఓపిక పడతారు.

చాలా సందర్భాలలో ప్రేమనేది మనసుకు చెందినదిగా అన్పిస్తుంది. కొంతమంది ఈ ప్రేమకు జీవశాస్త్ర కారకాలను ప్రతిపాదించారు. ఇలాంటి రెండు ఆధారాలను మనం విశేషంగా చెప్పుకోవచ్చు.

ఈనాటి ఈ "ప్రేమ" ఏనాటిదో...!

ప్రేమ ఏర్పడడానికి మనిషిలోని పునరుత్పత్తి వారసత్వభావం కొంత దోహదపడుతుందని ఆధునిక జీవశాస్త్రవేత్తలంటున్నారు. ప్రాచీనకాలంలో మనిషి అనాగరికంగా జీవించాడని మనం భావిస్తున్నప్పటికీ...కలిసి గడపడానికే ఎక్కువ మక్కువ చూపాడని పరిణామక్రమవాదులు సాక్ష్యాలను చూపిస్తున్నారు. "శతాబ్దాల క్రితం... శిశువుల

ఆరోగ్యాన్ని కాపాడటానికి జన్యు వైరుధ్యం పాటించడం, గర్భధారణ సమయంలో భార్యకు దగ్గరగా ఉండటం, పుట్టిన బిడ్డ పోషణ చూడటం పైన పునరుత్పత్తి వ్యవస్థ ఆధారపడుతూ వచ్చింది" అని డెస్మండ్ మోరిస్ అంటాడు. "ఆకలిదప్పులు తీర్చుకున్నట్లుగానే శారీరక అవసరాన్ని తీర్చుకోడానికి ఆదిమానవులు విజాతి వ్యక్తులకు దగ్గరయ్యారని మనం భావించలేం" అని శాస్త్రజ్ఞులంటున్నారు. ఆదిమ తెగలకు చెందినవారిలో ప్రేమపై మనకున్నంత వర్ణనాసక్తి లేదు. అయినా ఈ అపురూపమైన మనోభావనకు నాటి సంచార జీవితంలోనూ మనిషి చోటిచ్చాడని మనకు స్పష్టంగా తెలుస్తోంది. అప్పట్నుంచి ఈ భావన మానవ జన్యువులో నిక్షిప్తమై ఉన్నందునే నేటి మానవుడు ఈ ప్రేమనే మనోభావనకు పులకాంకితుడవుతున్నాడని జీవశాస్త్రవేత్తలంటున్నారు. ఆనాటి నుండి ఈ ప్రేమ లైంగిక ఆకర్షణ, లైంగిక సంయోగం వంటి మౌలిక ప్రయోజనాలకు మాత్రమే పరిమితం కాలేదు. ఈ ప్రేమ స్థిరమైన బంధాన్ని గాఢంగా పెనవేసుకునేలా చేస్తుంది. ఆ తరువాతి కాలంలో జన్యు సంబంధం లేని వ్యక్తులను కలిపి ఉంచటానికి దోహదపడుతుంది. తద్వారా మానవజాతి మనగల్గటానికి సాయం చేస్తూ వచ్చింది.

ఏ నరాలతీగెల సంగీతమో ఈ ప్రేమ....

ప్రేమ లైంగికత్వానికి చెందినదే అని భావించడం ద్వారా 1964లో స్టాన్లీ అనే మానసికవేత్త, శారీరక ప్రతిచర్యల ధర్మాలను ఆధారంగా ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. గుండెదడ, అరచేతులు చెమటపట్టడం, ఊపిరి గాఢంగా రావడం, మొదలైనవి. ఈయన ప్రకారం... ప్రేమ, కోపం, అసూయ, ఆందోళన మొదలైన భావోద్వేగాల మధ్య తేడాను, మన శారీరక మార్పుల బట్టి మాత్రమే కాకుండా, వాటిని మనం సంబోధించే విధానాన్ని బట్టి వేరుపర్చగలం. ప్రేమకూడా ఇలాంటిదే అంటాడీయన. అయితే ఈయన చెప్పింది పాక్షికంగానే సరైనదని పరిశోధనలు చెబుతున్నాయి. స్వయంచోదిత నాడీవ్యవస్థ ప్రతిచర్యల్లో నిర్దుష్టమైన భావోద్వేగాలకు, స్పష్టమైన వైరుధ్యమున్నట్లుగా తోస్తోంది. కాబట్టి ప్రేమ, భావోద్వేగాలను మనం స్పష్టంగా నిర్వచించగలం.

మనోవైద్యులు డా॥మైఖేల్ వీబోవిట్జ్ ఆసక్తికరమయిన సిద్ధాంతాన్నందించాడు. ఇతని ప్రకారం, ప్రేమకు కారణం...మెదడులోని నాడీకణాల మధ్య ఖాళీని భర్తీ చేసే రసాయనిక సందేశాలనందించే డాపామైన్, నోరా పైనాఫైన్ అనే న్యూరో ట్రాన్స్‌మీటర్లు చురుగ్గా పనిచేయటమే. ఈ ట్రాన్స్‌మీటర్లు మనకు ఆకర్షణీయంగా అన్పించే వ్యక్తిని మనం చూడగానే ప్రేరేపితమవుతాయని ఈయన వాదన. తీవ్రమైన ప్రేమ సంబంధాలకు సిరోటొనిన్, స్థిరమయిన ప్రేమ బంధాలకు ఎండార్ఫిన్ అనే న్యూరోట్రాన్స్‌మీటర్లు కారణమని ఈయన ప్రతిపాదించాడు. ❀



వకుళాభరణం రామకృష్ణ

ఒకనాటి అర్ధరాత్రి ప్రశాంతత నిండుకున్న సమయం. ప్రపంచం గాఢసుషుప్తిలో వుంది. నిద్రిస్తున్న యశోధరను పొదివిపట్టుకొని, పసివాడు రాహుల్ ముఖంమీద చెరగని చిర్నగవుతో నిద్రిస్తున్నాడు. గుండెదిటవు చేసుకున్నాడు సిద్ధార్థుడు. రథచోధకుడు చెన్నడిని పిలిచి, ప్రాపంచిక జీవితంలోని పరమార్థాన్ని కనుగొనడానికి సర్వసంగపరిత్యాగం గావించాడు. ఎందుకిలా చేశాడు ?

మరణం చూసిన మనస్సు.....

క్రీ.పూ. 6వ శతాబ్దం ప్రపంచ వ్యాప్తంగానే మతపరంగా నిరసనలకు, తిరుగుబాట్లకు, కొత్త మతశాఖలకు పేరెన్నికగలది. భారతదేశంలో వర్ధమానుడు, బుద్ధుడు, చార్వాకుడు, చైనాలో కన్‌ఫ్యూషియస్, పర్షియాలో జొరాస్టర్ యింకా ఎందరో తమ సమకాలిన సమాజాల్లో, మతాన్ని సరళీకరించి, ముందున్న పరిస్థితులకు భిన్నంగా, ప్రజలకు చేరువగా చేర్చి, మానవజీవితంలో నిష్టకు, నియమాలకు, నైతికతకు చోటు కల్పించారు. సత్యనిరతితో, క్రమపాలనతో, భూతదయతో ప్రశాంత జీవనం సాగిస్తే, జీవితం సుఖమయవుతుందన్న వారి భావజాలం వల్ల యజ్ఞయాగాదులనుండి, కర్మక్రతువుల నుండి, పూజాపునస్కారాల నుండి, పూజారులు, పురోహితుల నుండి మతం విముక్తి పొందింది.

పై ధోరణికి భారతదేశంలో బుద్ధుడు ప్రతీకగా నిలుస్తాడు. బుద్ధుడి అసలు పేరు సిద్ధార్థుడు. క్షత్రియుడు, రాజవంశీకుడు, యువరాజు. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి. ప్రాచీన భారతదేశంలో అప్పుడే చిన్న: చిన్న రాజ్యాలు ఏర్పడుతున్నాయి. శాహ్య వంశానికి చెందిన సిద్ధార్థుడు కపిలవస్తు రాజ్యానికి వారసుడు. సకల భోగ భాగ్యాలతో పెరిగాడు. విలువిద్య, మల్ల యుద్ధం, వేటలలో ఆరితేరాడు. పదహారేండ్ల వయసులో యశోధరతో వివాహమైంది. సుఖ సంతోషాలతో తులతూగుతున్న సిద్ధార్థుడి జీవితంలో జరిగిన ఒక సంఘటన అతడి జీవితాన్నే మలుపు తిప్పింది.

వ్యాహ్యాళికి బయలుదేరి పురవీధుల గుండా తరలివెడుతున్న సిద్ధార్థుడు ఒక పండు ముసలివాణ్ని, రోగ పీడితుణ్ని, చనిపోవడాన్ని చూశాడు. నిర్జీవంగా పడివున్న శవాన్ని చూశాడు. ఈ దృశ్యాలు అతడిని పూర్తిగా కలచివేశాయి. దు:ఖ భాజనుడయ్యాడు. మనశ్శాంతి కొరవడింది. సకల సౌకర్యాలున్న రాజ ప్రసాదం కానీ, గాఢంగా ప్రేమించిన భార్య అందాలరాణి యశోధర కానీ, అతడి దు:ఖాన్ని రూపుమాపలేకపోయాయి. సుందరమయమైన జీవితంలో చోటుచేసుకున్న ఈ దు:ఖం నుండి ప్రజలకు విముక్తి లేదా ? విముక్తి కల్పించలేమా ? ఏమిటి పరిష్కారం ? మనుషులకు దూరంగా ఉంటూ దీర్ఘాలోచనలో లీనమైన సిద్ధార్థుడికి కుమారుడు పుట్టాడు. రాహులుడని నామకరణం చేశారు. పుత్రజననం, సిద్ధార్థుడికి ఆర్తిని, మానసిక వ్యధను తీర్చకపోగా, వృద్ధి చేసింది. ఇక లాభం లేదనుకున్నాడు.

ఒకనాటి అర్ధరాత్రి ప్రశాంతత నిండుకున్న సమయం. ప్రపంచం గాఢసుషుప్తిలో వుంది. నిద్రిస్తున్న యశోధరను పొదివిపట్టుకొని, రాహుల్ ముఖంమీద చెరగని చిర్నగవుతో నిద్రిస్తున్నాడు. గుండెదిటవు చేసుకున్నాడు. సిద్ధార్థుడు, రథచోధకుడు చెన్నడిని పిలిచి, ప్రాపంచిక జీవితంలోని పరమార్థాన్ని కనుగొనడానికి సర్వసంగపరిత్యాగం గావించాడు. దీన్నే 'మహాభినిష్క్రమణం' అంటారు. ఇదే సిద్ధార్థుడి జీవితాన్ని మలుపుతిప్పి, ఆ తర్వాత బోధివృక్షం కింద జ్ఞానోదయం పొంది, బుద్ధుడైనాడు. ముఖ్యంగా నాలుగు విషయాలు చెప్పాడు. "జీవితంలో దుఃఖముంది. దానికి హేతువు వాంఛ. దుఃఖాన్ని నివారించే మార్గం ప్రబోధిస్తాను". అన్నాడు. అదే నిర్వాణం. అది అష్టాంగిక మార్గంగా రూపుదిద్దుకొంది. మత సంబంధమైన యజ్ఞాలు, యాగాలు, క్రతువులు, భగవత్ అర్పితాలు అవసరం లేదన్నాడు. రాగద్వేషాలను, అసూయ, అక్రమ ఆలోచనలను త్యజించాలన్నాడు. వైదికమతంలో చోటు చేసుకున్న కుల వ్యవస్థను ఖండించాడు. వైదిక మతాధిపత్యాని వ్యతిరేకించిన ప్రజా సంస్కర్త బుద్ధుడు. సత్యం, అహింస, సరైన ఆలోచనలు, రుజువర్తనం, పరుల సొమ్ము ఆశించకపోవడం మొదలైన సాదా, సీదా నియమాలతో, సరళ సుందర జీవనం సాగించమని ఉద్బోధించాడు. మన ఎదుటవున్న భౌతిక ప్రపంచమే యదార్థమనీ, అర్థంకాని, అంతుచిక్కని పారలౌకిక విషయాలు పట్టించుకోనవసరం లేదన్నాడు. నాస్తికుడు కాదు గానీ, బుద్ధుడు నిశ్చయంగా సంశయాత్మే. అనేకానేక చెడుగులతో, అర్థం, పర్థం లేని మతనియమాలతో భారతీయ సమాజం అల్లాల్లాడిపోతున్నపుడు, దిక్కూ దిశాలేక ప్రజలు ఆత్మ సంక్షోభానికి గురయినపుడు, వారికి హేతుబద్ధ, ఆచరణాత్మక జీవితాన్ని ప్రసాదించిన బుద్ధుడిని కన్న గర్వించదగ్గ భూమి మనది.



నా కేసు గెలుస్తుందా ?

1980లో తాహశీల్దారు బలహీన వర్గాలకు ఇళ్ల స్థలం కేటాయించాడు. అప్పుడు నన్నొక కళాకారునిగా, పత్రికావిలేఖరిగా గుర్తించి **195** గజాల ప్లాటు, పట్టా సర్టిఫికెట్టు ఇచ్చారు. ఇంటి ముందు కొద్దిగా స్థలం వదిలాను. మాజీ సర్పంచ్, అతని అనుయాయులు కలిసి అక్కడో రాయి పాతారు. స్థలమెక్కువగా ఉందన్నారు. చేయి చేసుకోవడానికొచ్చారు. నేను కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నాను. బండతీయలేదు. నా దగ్గర ఖబ్జా సర్టిఫికెట్లున్నాయి. రికార్డు ఎవిడెన్సుంది. కేసు గెలవడానికి వివరాలు తెలుపగలరు.

గాంధి రాజు
శ్రీనివాస్‌నగర్ కాలనీ, మహబూబ్‌నగర్

జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

ఆ భూమిపై సర్వహక్కులూ...

మా నాన్నగారి పేరు మీద ఆరెకరాల పొలముంది. దాన్ని వంద సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నాం. **1984**లో మా నాన్నకు రైతు పాస్ పుస్తకమిచ్చారు. **1966** సంవత్సరం ఆయన బ్యాంకులోను తీసుకొన్నారు. ఆ తరువాత చెల్లించారు. **1987**లో మా పెద్దన్నయ్య ఈ భూమి మీద బ్యాంకు నుండి లోను తీసుకున్నారు. పూర్తిగా చెల్లించారు. భూమి పన్ను బకాయి లేదు. ఇసి మా నాన్న పేరుపై ఉంది. మా భూమి పట్టా పాస్ పుస్తకం మాకు ఇస్తారా .

ఎం. మెహరున్నీసా, ఎం.సురేజాభీ
కోడుమూరు.

భూమిపై సర్వహక్కు

ఆ భూమిపై సర్వహక్కులూ మీ నాన్నగారికే ఉన్నాయి. ఆయన మీకెవరికైనా బహుమతిగా గాని, భాగాలుగా గాని విభజిస్తే పత్రాల ద్వారా మీ పేరిట పాస్ పుస్తకాలు పొందవచ్చును.

మీ అధీనంలోనే

మీ పేరిట ఉన్న పట్టాలో (195 గ॥) ఎంతైతే విస్తీర్ణంలో ఉన్నారో అంతవరకు మీ నుండి ఎవరూ ఏమీ చేయలేరు. మీకు 195 గ॥కు ఎక్కువ భాగం మీ ఇంటి ముందుంటే అది ప్రజావసరాల నిమిత్తం ప్రభుత్వంగానీ, సర్పంచ్ గానీ తీసుకునే అవకాశముంది. మీరు పట్టా ఇచ్చినంతలోనే ఉంటే ఇప్పటికే మీరు పొందిన కోర్టు ఆర్డర్ సరిపోతుంది. మీరు చెప్పినట్లు రికార్డు ఎవిడెన్స్, వగైరా మీ కనుకూలంగా ఉంటే 195 గ॥ వరకు మీ ఆధీనంలోనే ఉంటుంది.

నాన్‌స్టాప్ కదా !

"నువ్వు కొండయ్య అనే మనిషిని బస్సుతో గుద్ది చంపిన మాట నిజమేనా ?" అనడిగాడు జడ్జి ఆర్టీసీ డ్రైవర్ చుక్కారావును

"నిజమే" ఒప్పుకున్నాడు చుక్కారావు.

"మరి బస్సెందుకు ఆపలేదు" ప్రశ్నించాడు జడ్జి

"అది నాన్‌స్టాప్ "బస్సు విజయవాడలో బయలుదేరి హైదరాబాద్‌లోనే ఆపాలి" చెప్పాడు చుక్కారావు

\- పెండెం జగదీశ్వర్

ఇంటి సంగతులు

పి. జ్యోతి

వేలెడంత లేదు....వాడికి వేలకు వేలు పోసి బట్టలు తెస్తున్నావ్! నెలన్నా తిరక్కముందే అవి పట్టకుండా పోతాయి. నీ చిన్నప్పుడైతే.... సంవత్సరానికి రెండు జతలు కుట్టిస్తే... ఎంత సంబరపడేవాడివో... వెర్రినాగన్నవి! ఇప్పుడైతే ప్రతిదానికీ బట్టలు తెచ్చిపారేస్తున్నారు. ఏం మాయరోజులొచ్చాయో...ఏమో"

బట్టలా...గుట్టలా...

"శిరీషా! పర్వతంలా ఈ మూటేవిటే ఇక్కడ"

బెడ్‌రూంలోంచి గొంతు చించుకుని అరుస్తున్నారాయనగారు.

"ఏవై ఉంటుందబ్బా..." అనుకుంటూ చేస్తున్న పనొదిలేసి పరుగున వెళ్లా... అది బట్టలమూట!

"ఇంట్లో ఉంది నలుగురం. బట్టలు మాత్రం రెండు బీరువాల నిండా ఉన్నాయి. మరో రెండు బీరువాలు కొందామన్నా.... అవెక్కడ పెట్టాలో అర్థం కావడం లేదు. ఇదంతా మీ మూలంగానే" అన్నా కోపంగా.

"అవునులే. ప్రతిదానికీ నేనొకణ్ని తేరగా దొరికా... నువ్వనే మాటలన్నీ పడ్డానికి"

"అంటే! దారినపోయే దానయ్యనంటే ఊరుకుంటాడా? ప్రతిదానికీ కొత్త బట్టలుకొనడమే! పోనీ అదేదో మీరొక్కరే కొనుక్కుంటారా అంటే... అలాకాదు. పిల్లలిద్దరికీ తెగ తెస్తున్నారు"

ఇంతలో అత్తయ్యగారొచ్చేశారు లోపల్నుండి.

"ఏంట్రా నానిగా గొడవ"

"అబ్బ! ఎంత చిన్న నానిగాడో... ఈవిడ గారాబం చల్లగుండ!" అనుకున్నా.

"అమ్మా! నువ్వైనా చెప్పవే నీ కోడలికి... కొత్తబట్టలు కొనడమూ తప్పేనా" తల్లి చాటు బిడ్డలా ఫోజుపెట్టి అడుగుతున్నారు...



"అవున్రా! అదన్నదాంట్లో తప్పేముంది. నేనూ నీ వేషాలు చూస్తూనే ఉన్నా. వేలెడంత లేదు....వాడికి వేలకు వేలు పోసి బట్టలు తెస్తున్నావ్! నెలన్నా తిరక్కముందే అవి పట్టకుండా పోతాయి. నీ చిన్నప్పుడైతే.... సంవత్సరానికి రెండు జతలు కుట్టిస్తే... ఎంత సంబరపడేవాడివో... వెర్రినాగన్నవి! ఇప్పుడైతే ప్రతిదానికీ బట్టలు తెచ్చిపారేస్తున్నారు. ఏం మాయరోజులొచ్చాయో...ఏమో"

ప్రతి ఇంట్లోనూ ఇలాంటి మాటలు అప్పుడప్పుడూ మనం వింటూనే ఉంటాం. ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలు అన్న తేడాలేకుండా అందరం బట్టలెక్కువగానే కొనుక్కుంటున్నాం. అందుకే ఇంట్లో ఎంతమంది ఉంటే అన్ని బీరువాలు కొనాల్సొస్తోంది. బీరువాలంటే కొంటారు... మరవి పెట్టుకునేందుకు ఇంట్లో స్థలముండాలిగా. అందుకే...బట్టలు కొనేప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి

-తప్పనిసరన్న పరిస్థితుల్లో మాత్రమే బట్టలు కొనుక్కోవాలి.

-పార్టీలకెళ్లేటప్పుడు వేసుకోవడానికి కొన్ని డ్రెస్‌లు, చీరలు జాగ్రత్తగా పెట్టుకోవాలి.

-పాత బట్టలను పనివాళ్లకిచ్చేస్తే వారూ సంతోషపడతారు. మనకూ బీరువాలో ఖాళీ ఏర్పడుతుంది. కొత్త బట్టలకు స్థానం లభిస్తుంది.

-పెరిగే పిల్లలకు బట్టలు కొనేటప్పుడు వారికన్నా కొంచెం పెద్దసైజువి కొంటే చాలా రోజులు మన్నుతాయి. చూడగానే కనబడేది ఒంటిమీద ఉన్న బట్టలే. కానీ చెరగని చిరునవ్వే అన్నింటికన్నా మించిన అలంకరణని మరవొద్దు. ఇది ప్రతిఒక్కరికీ కొనుక్కోకుండానే లభించే గొప్పవరం.

నేర్చుకుందాం...రా!

కొవ్వొత్తుల మందిరం

అగస్త్యరాజు లక్ష్మీ సూర్యకళ
ఫోన్ : 040-55889954

ఈ వారం మనం క్యాండిల్స్‌తో మందిరాన్ని ఎలా తయారు చేసుకోవచ్చో చూద్దాం. ముందుగా మందిరాన్ని తయారుచేయటానికి కావాల్సినవి ఏమిటో చూద్దాం. వెల్వెట్ షీట్ (మనకు నచ్చిన కలర్), ఫెవికాల్, రెండు మూడు రంగుల క్యాండిల్స్ కొన్ని, ఊలు ఆరంజ్‌కలర్, గ్రీన్ కలర్‌వి, వలుచటి అట్ట, డిజైన్ ఉన్న శుభలేఖలు.



తయారు చేసే విధానం :

ముందుగా అట్టను నలుచదరంగా కత్తిరించుకోవాలి. తర్వాత మనకు ఎన్ని అంతస్తులు కావాలంటే అన్ని అట్టముక్కలను రెండు లేదా మూడు అంగుళాల వెడల్పులో కట్ చేసుకోవాలి. తర్వాత అన్ని అట్టముక్కలకు వెల్వెట్ షీట్‌ను ఫెవికాల్‌తో అంటించాలి. నలుచదరంగా ఉన్న అట్టను బ్యాగ్రౌండ్‌గా చేసుకొని దానికి మధ్య మధ్యలో మిగిలిన (చిన్న) అట్టముక్కలను అంతస్తులుగా అతికించుకోవాలి. తరువాత క్యాండిల్స్ అన్నింటిని ఒకే సైజ్‌లో కత్తిరించి అట్టముక్కల మధ్యలో గదులు, గదులుగా ఏర్పడేటట్లు అతికించుకోవాలి. గదులు మనకి ఎన్ని కావాలంటే అన్ని అరలు అరలుగా అమర్చుకోవాలి. వాటిల్లో మనకి నచ్చిన దేవుళ్లని అమర్చుకొని అడుగున ఫెవికాల్‌తో అంటించాలి. విగ్రహాలు ఎక్కడ దొరుకుతాయని సందేహం అక్కర్లేదు. దుకాణాల్లో ఏనుగుదంతాలతో, చెక్కతో చేసిన అష్టలక్ష్మీ, దశావతారాలు (విష్ణుమూర్తి), అష్ట వినాయకుడి విగ్రహాలు ఒకే అట్టకి అతికించి దొరుకుతాయి. వాటిని విడిగా తీసి అంతస్తుల మధ్యలో అమర్చి షోకేస్‌పీస్‌గా తయారు చేసుకోవచ్చు. ఊలు మంచి కాంబినేషన్లలో తీసుకొని, పసుపు, ఆకుపచ్చ రంగులైతే బంతిపూలమాలలాగా, పింక్ గ్రీన్ రంగుపూలతో మాలకడితే గులాబి పూలమాలలాగా ఉంటుంది. ఆరంజ్, గ్రీన్ అయితే కనకాంబరం, మరువం దండలాగా ఉంటుంది. ఊలుని మూడు, నాలుగు అంగుళాల పొడవులో రెండు రంగుల ఊలు ముక్కలను కట్ చేసి పెట్టుకుని వాటిని పైకి కిందికి మడిచి మాల కట్టుకోవాలి వాటి చివరలను ఫెవికాల్‌తో అతికించుకోవాలి. చివరగా శుభలేఖలలో కార్నర్ డిజైన్‌లను కట్ చేసుకుని బ్యాగ్రౌండ్ అట్టకి ఆర్చిలాగా అతికించుకోవాలి. పైన కుడివైపు, ఎడమవైపు ఖాళీలలో స్వస్తిక్, ఓంలను మెరుపు కాగితంతో అతికించుకుంటే ఆర్టిఫిషియల్ అష్ట వినాయకుడి గుడిని మనం మన చేతులతో నిర్మించినట్లే కదా ! ఇలా మీకిష్టమైన ఆకృతులతో ప్రయత్నం చేస్తారు కదా ...

డ్రైవింగ్ టెస్ట్

ఒక యువకుడు లైసెన్స్‌కై ఆర్.టి.ఓ. ఆఫీసులో డ్రైవింగ్ టెస్టు ఇచ్చారు.

అతన్ని స్నేహితుడు "ఏరా ! డ్రైవింగ్ టెస్ట్ అన్నావు గదా పాసైనావా ? ఫెయిలా ?

ఏమోరా ! నేను హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయి వచ్చేటప్పుడు కూడా, నాకు టెస్టు పెట్టినాయనకు ఇంకా స్పృహ రాలేదు. ఫలితం ఎలా తెలుస్తుంది. అంటూ నిట్టూర్చాడు ఆ యువకుడు.

ముహ్మద్ : జఫరుల్లాఖాన్



సీరియల్

మూలం : అనుపమా నిరంజన
అనుసరణ : వి. నాగరత్న
(11 వ భాగం)

గత సంచికలో...తనకొక వారసుణ్ని కనిస్తుందని హర్యశ్వుడు మాధవిని అన్ని రకాల అదనపు సౌకర్యాలలో, ఆదరాభిమనాలతో ముంచెత్తాడు. మహారాణి, మాధవిని పిలిపించుకుని తన అసూయాద్వేషాలను వెళ్లగక్కింది. రాజుకి వారసుణ్ని కనిచ్చి గాలవుడెంట ఉత్తచేతులతో వెళ్లాల్సినదానివేనని ఈసడించింది. అది మొదటిసారిగా విన్న మాధవి నిర్ఘాంతపోయింది. తనమీద, తన శరీరంమీద, తన సంతానంమీద తనకెలాంటి హక్కులేకుండా అయిపోయిందేవిటాని వ్రూన్పడిపోయింది. ఇక చదవండి...

మాధవి

ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా వసంతోత్సవాలకై ఏర్పాట్లు ఘనంగా చేశారు. రాజభవనపు వీధులకు ఇరువైపులా చెట్లకొమ్మలు, పూవులతో చక్కటి కబందమాలలల్లి అలంకరించారు. చిక్కటి పేడకళ్లాపి జల్లి రంగవల్లికలతో తీర్చిదిద్దారు. వాటిమధ్య పసుపు, కుంకుమ, పూలు అందంగా జల్లారు. ఇక రాజసౌధం అందాన్ని వర్ణించేందుకు వేనోళ్ళు చాలవు. పుష్పాలంకరణలో నిష్ణాతులైన వ్యక్తులచేత చేయించడాన గొప్పగా శోభిల్లుతోంది. ఆ పూవుల అమరికలోనే అయోధ్య నగరం, హర్యశ్వుడు, అతడు సాధించిన గొప్ప విజయాలు లిఖించబడ్డాయి. వాటి అందాలను చూట్టానికి చుట్టుపక్కల ఊళ్ళనుండి కూడా ప్రజలు వస్తున్నారు. ఆ అందం ఇలా చూసి అలా వెళ్లేలా లేదు. రెప్పవేయడం మరచిపోయి అలా నిలబడిపోయేలా చేస్తోంది. ఇక రాత్రివేళల్లో అయితే దీప తోరణాలు. చీకటిలో మిణుకుమిణుకుమంటూ నగరానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి.

హర్యశ్వుడి ఆహ్వానం మేరకు సామంతరాజులు విచ్చేశారు. అందరికీ పంచభక్ష్యపరమాన్నాలతో విందు. ఆపై సంగీత, సాహిత్య, నృత్య కార్యక్రమాలు. ఆశుకవిత్వం, సాముగరిడీలు, ముష్టిఘాతాలు మొదలైన అనేక పోటీలు. మొత్తానికి చెప్పనలవి కానంత కోలాహలంగా వుంది.

ఒక మూలగా మాధవి, ఆమె పక్కన కనకాంబరి కూర్చున్నారు. సభలో ఆసీనులైనవారిని తిలకించిన మాధవి దృష్టి ఒకచోట నిలిచింది. మహామంత్రి పక్కన కూర్చున్న పాతికేళ్ళ యువకుడు ఎంతో పొడుగ్గా, బలిష్టంగా ఉన్నాడు.



"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

మంచి పసిమిఛాయతో శరీరం ఎంతో తేటగా ఉంది. ఒరలో కత్తి, కళ్లలో తేజస్సుతో చూడగానే గొప్ప ధైర్యశాలి, ఉదారస్వభావుడు అనిపించేలా వున్నాడు.

"కనకాంబరీ, నువ్వు అప్పుడప్పుడూ చెప్తుంటావు. ఆ ఆనందవర్ధనుడంటే ఇతనేనా?" కుతూహలంగా అడిగింది మాధవి.

"ఒక్కసారైనా చూడకుండా భలే పోల్చుకున్నావే మాధవీ... మహామంత్రిగారి ఏకైక కుమారుడు"

"నా తండ్రి నాకు స్వయంవరం కనుక ఏర్పాటుచేస్తే ఇటువంటి వ్యక్తి మెడలో వరమాల వేయాలనుకున్నాను"

"నిజంగా అలా జరగాల్సింది. అతను మంత్రిపుత్రుడైతేనేం, రాజఠీవి ఉట్టిపడుతుంటుంది. సాహసమూ, సౌకుమార్యమూ సమపాళ్లలో ఉన్నాయంటే నమ్ము"

"ఇందులో నమ్మకపోవడానికేముంది కనకాంబరీ?"

"మాధవీ, నీకో రహస్యం చెప్పనా... మన రాజుకు పుత్రులు లేనందున ఆనందవర్ధనుడిని రాజును చేసే అవకాశం ఉందని వాళ్లూవీళ్లూ అనుకోగా విన్నాను" అంటూ ఇంకా అనేక విషయాలు చెప్పింది కనకాంబరి.

ఇతర్లు గమనించకుండా మాధవి అతణ్నే చూడసాగింది.

అనుకోకుండా తలెత్తిన ఆనందవర్ధనుడు మాధవిని చూడనే చూశాడు. తన తండ్రి అంతకుముందే చెప్పినందున మాధవిని త్వరగానే పోల్చుకున్నాడు. ఆమె సౌందర్యానికి అతను తల తిప్పుకోలేకపోయాడు. అతడలా నిశితంగా చూడగానే మాధవికి హృదయంలో చిత్రమైన స్పందన, అలజడి కలిగాయి. 'అటువంటి ధీరోదాత్తుడికి అర్ధాంగి కావలసిన తాను ఇలా కావడమేమిటి? ఒక్క చూపుతో సమ్మోహనపరచి గొప్ప అనుభూతి కలిగించాడే... ఇలాంటి మధురభావన హర్యశ్వుడి సన్నిధిలో ఏనాడూ పొందలేకపోయింది. ఎందుకిలా జీవితం ఇంత అస్తవ్యస్తమైంది?' అనుకోగానే ఎంతో బాధగా, వెలితిగా అనిపించింది.

అంతలోనే కడుపులో బిడ్డ అలవోకగా కదిలింది. ఆ సున్నితమైన ప్రకంపనం పుట్టబోయే బిడ్డను స్ఫురణకు తెచ్చి "నేనేనా ఇలా ఆలోచిస్తోంది? హర్యశ్వుడి సంతును మోస్తూ పరపురుషుడి గురించి చింతించ వచ్చునా? ఇంత పాపానికి నేనెలా ఒడికట్టాను? పెళ్లికిముందు ఎవరి గురించైనా, ఎలాంటి కలలైనా కనొచ్చు గానీ వేరొకరి పరమైనాక ఇక పిచ్చి ఊహలు చేయకూడదు. అలా చేస్తే పుణ్యస్త్రీలు కారు, వారకాంతలతో సమానం అంటారు. ఛఛ, నేనేంటి ఇంత వికారంగా మాట్లాడాను? కనకాంబరి పైకి వ్యక్తం చేయలేదు కానీ మనసులో నా హీనమైన ప్రేలాపనకు ఏవగించుకుని ఉంటుంది' అనిపించగానే మాధవి ఒణికిపోయింది.

ఇంతలో ప్రేక్షకులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

అప్పటివరకూ ఆశు కవిత్వం వినిపించిన భట్రాజు వెళ్లగా, రాజనర్తకి ప్రవేశించింది.

"ఆమె పేరు మోహిని. నిజంగా ఎవర్నైనా మోహింపచేసేలా వుంటుంది. రాజుగారికి ఆమెపట్ల తగని మక్కువ" అంది కనకాంబరి మెల్లగా.

నర్తకి నృత్యం ప్రారంభించింది. మాధవి రాజునే పరికించసాగింది. ఆయన కళ్లలో తమకం స్పష్టంగా కనిపిస్తోంది. దాంతో మాధవికి ఆవేశం పొంగుకొచ్చింది. 'అతడు ఎన్ని పెళ్లిళ్లైనా చేసుకోవచ్చు. మరెందరు స్త్రీలనైనా తెచ్చిపెట్టుకోవచ్చు. యుద్ధంలో ఒకరిని, వేటకు వెళ్లి ఒకరిని మోహించి వెంట తెచ్చుకోవచ్చు. వారందరూ చాలనట్లు భోగస్త్రీలతో, రాజనర్తకులతో కులకవచ్చు. నీతులన్నీ ఆడవాళ్ళకే పరిమితమా? ఎలాంటి తెగింపూ లేకున్నా కనీసం కంటితో చూసే, మనసుతో ముచ్చటపడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారా? ఎక్కడిదీ భావజాలం? నీతీనిజాయితీ ఉండాల్సిందే కానీ అది స్త్రీపురుషులకు సమానం కాదా? ఆనందవర్ధనుడిని కేవలం కళ్లతో చూసి ఆనందించేందుక్కూడా తానింత భయపడుతోందంటే అందుక్కారణం ఏమిటి? ఆడవాళ్లను ఎందుకు ఇంతగా వంచిస్తున్నారు? ఇదేం అన్యాయం?! తాను కనీసం హర్యశ్వుడి భార్య అయినా కాదే.?' అంటూ మాధవి అంతరంగం ప్రశ్నించింది.

నృత్యానంతరం మోహినికి తన మెడలోని రత్నాభరణం తీసిచ్చాడు రాజు.

ఆ తర్వాత ఆడిపాడిన నర్తకులకు కూడా ఘనంగా బహుమతులిచ్చి పంపాడు.

* * *

వసంతోత్సవం ముగిసి చాలారోజులే అయినా మాధవికి ఆనందవర్ధనుడు గుర్తొస్తూనే వున్నాడు. అతడిని కొంత దగ్గరగా చూసి, కాసేపు మాట్లాడితే బాగుండును అని చాలా కోరిగ్గా వుంది. కానీ ఆ కోరిక ఎటూ తీరదని ఆమెకి బాగానే తెలుసు. అందువల్ల ఆత్మీయురాలైన కనకాంబరితో ఆనందవర్ధనుడి గురించి ప్రస్తావిస్తూ, ఆమె చెప్పే అతని సంగతులు వింటూ సంతృప్తిచెందుతోంది.

రాజవైద్యుడు వారానికోసారి వచ్చి పరీక్షిస్తున్నాడు.

ఆవేళ వృద్ధ దాసీ వచ్చి "ఏమ్మా, కడుపులో కొడుకు ఏమంటున్నాడు?" అంది.

"కొడుకే కావాలని ఏముంది, కూతురైనా కావచ్చుగా" అంది మాధవి.

"అలా అనకమ్మా, ఈ మాట వింటే రాజుగారికి చాలా కోపమొస్తుంది"

'తన ఆలోచనలపై కూడా ఈ అదుపేంటి?' అని కోపం ముంచుకొచ్చినా మాధవి మారు మాట్లాడకుండా ఊరుకుంది.

"అయినా కూతురు పుడితే ఒరిగేదేంటమ్మా, కొడుకైతే రాజౌతాడు. సమర్థుడైతే సామ్రాట్టు అవుతాడు" అంది వృద్ధదాసి మాధవిని అలరింపజేయాలనే ఉద్దేశంతో.

'నిజమేలే, ఆడపిల్లగా పుట్టి ఈ ప్రపంచంలో పొముకునేదేముంది, మగనలుసునే పుట్టనీ' అనుకుంది మాధవి.

ఇంకా వుంది.

మాధవికి ఆడపిల్ల పుట్టిందా...మగపిల్లాడా?!

రాజ్యానికి వారసుడే కావాలని ఆదేశించిన హర్యశ్వుడు ఒకవేళ మాధవికి ఆడపిల్ల పుడితే ఏం చేస్తాడు?

కాన్పు తరువాత మాధవిని ఎలా చూశాడు?

వచ్చే సంచికలో...

కె శివలీల

అయ్యయ్యో...జేబులో పెన్ను పోయే!

బ్యాంకుకెళ్లిన ప్రతిసారీ... కచ్చితంగా ఎవరో ఒకరు పెన్నడుగుతారు! మనకి కాస్త హెల్పింగ్ నేచరెక్కువగా.... ఇచ్చేస్తాం...ఇంకేముంది హ్యాండిస్తారు. అందుకే... ఎవరు పెన్నడిగినా నేనిప్పుడివ్వట్లేదు. ఇచ్చి ఏమరుపాటునుంటే పరిస్థితి అంతే మరి !

అది యూనివర్సిటీ కాలేజీ బ్యాంకు.... విద్యార్థులతో కిటకిటలాడుతోంది. బ్యాంకులో ఒక పక్కగా...నిలుచున్నాడో అబ్బాయి.

నల్లని రేబాన్ గ్లాసెస్...గోధుమ వర్ణంతో మెరుస్తున్నా బుజాలమీద పడుతున్న జుట్టు...మధ్యపాపిడి....కళ్లకు నీలిరంగు కాంటాక్ట్ లెన్సులు...మెడలో రంగురంగుల పూసల దండ...పావ్ కుర్రాడి లాంటి గెటప్! అమ్మాయిలను కుతూహలంగా గమనించడం... తనవైపు చూడబోయేంతలో కళ్లు తిప్పుకోవడం... పైకెటో చూడడం...ఇదీ అతని వాలకం!

ఇంతలో... ఓ కుర్రాడు దాదాపు 15 ఏళ్లుంటాయోమో...."ఎక్స్‌క్యూజ్‌మీ పెన్ ప్లీజ్..." అని అడిగాడా అబ్బాయిని.

ప్రెస్టేజీ ప్రాబ్లమను కున్నాడేమో టక్కున తీసిచ్చాడు.

"యువర్ టేస్ట్ ఈజ్ సో స్వీట్" అన్నాడా కుర్రాడు ఆ పెన్నునే అపురూపంగా చూస్తూ.



సమాధానంగా తన జుట్టును సవరించు కున్నాడా యువకుడు. "జస్ట్ మినిట్ సర్..." అని ఆ అబ్బాయి ఏదో కౌంటర్ ముందుకెళ్లాడు. ఫాం నింపడంలో నిమగ్నమై పోయాడు. ఇతనూ తన పనిలో.... అదేనండీ అమ్మాయిలకు సైటు కొట్టడంలో నిమగ్నమయ్యాడు. అదే అనువైన సమయంగా భావించిన ఆ కుర్రాడు....పెన్ను చక్కా జేబులో పెట్టుకుని చల్లగా జారుకున్నాడు.

'కనిపించిన వారినల్లా పెన్నడిగేయడం.. వాళ్లు ఏమారిన సమయంలో జారుకోవడం' బ్యాంకుల్లోనే కాదు, పోస్టాఫీసులు, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసుల్లాంటి ప్రదేశాల్లో మామూలే! అదే యూనివర్సిటీ కాలేజీ బ్యాంకుల్లో అయితే...ఫ్యాషన్ బాబులు.... స్టయిలిష్ అబ్బాయిలు ఎక్కువే! ఈ పెన్నుదొంగల మాయాజాలంలో చిక్కుకునే వారిలో ఇలాంటివారే ఎక్కువ అనడంలో ఎలాంటి సందేహమూ లేదని ఈ విద్యార్థుల అభిప్రాయాలు చదివితే మీకే అర్థమౌతుంది.

"ఓహ్! నా పెన్నులైతే ఎన్ని పోయాయో లెక్కేలేదు. బ్యాంకుకెళ్లిన ప్రతిసారీ... కచ్చితంగా ఎవరో ఒకరు పెన్నడుగుతారు! మనకి కాస్త హెల్పింగ్ నేచరెక్కువగా.... ఇచ్చేస్తాం...ఇంకేముంది హ్యాండిస్తారు. అందుకే... ఎవరు పెన్నడిగినా నేనిప్పుడివ్వట్లేదు. ఒక వేళ ఇచ్చినా క్యాప్ తీసేసి ఇస్తాను. అదీ కేవలం అబ్బాయిలకే....!? ఎందుకంటే ఆ పెన్నెలాగూ జేబులో ఉంచుకోలేరుగా... చచ్చినట్టు తిరిగిచ్చేస్తారు. అమ్మాయిలైతే... క్యాప్ లేకపోయినా పర్లేదనుకుని పర్సులో వేసుకెళ్లిపోగలరు" అంటాడు ఇంజనీరింగ్ విద్యార్థి రోషన్.

"పెన్నులు కొట్టేయడమే పనిగా పెట్టుకునేవారుంటారు. అది వారికో మానసికానందాన్నిస్తుంది. ఏంటి ఆశ్చర్యపోతున్నారా? పూర్తిగా విన్న తరువాత మీరే నాతో ఏకీభవిస్తారు." అని బల్లగుద్దినట్లుగా చెబుతున్న మాలతికి ఎదురైన అనుభవమేంటో చూద్దాం.

"ఆ రోజు సాయంత్రం... మా తమ్ముడికి లెక్కల్లో డౌట్ క్లియర్ చేస్తున్నాను. అదే సమయంలో వాడి స్నేహితుడు రాజేష్ మా ఇంటికొచ్చాడు. అతని జేబు ప్రతిసారీ కొత్తపెన్నుతో కళకళలాడుతుంది. పెన్నులు సేకరించడం హాబీనేమో అనుకునేదాన్ని. అదే అతనితో అన్నాను. "రాజేష్! నీ పెన్నులు చాలా బాగుంటాయి. ఖరీదైనవిగానూ ఉంటాయి. ఏదేమైనా



నీ హాబీ మంచిదే. కీపిటప్!" అన్నాను. అతను చాలా తేలిగ్గా నవ్వేస్తూ "అక్కా...మీరెవ్వరికీ చెప్పనంటే మీకో నిజం చెప్పనా?" అని లోగొంతుకతో అన్నాడు ఏదో రహస్యం చెప్పబోతున్నట్లు. "ఈ పెన్నులన్నీ నేను కొన్నవి కాదు. ఇది నా హాబీ అంతకన్నా కాదు" అన్నాడు. "మరి ఇవన్నీ..." అర్థోక్తిలో ఆగిపోయాను.

"ఏముంది దీదీ...బ్యాంకుకెళతాను ఎవరిదగ్గరన్నా మంచి పెన్ను కనిపిస్తే పెన్నివ్వమని అడుగుతాను. వారు నన్ను గమనించట్లేదు అని నాకనిపించినపుడు ఎంచక్కా ఎస్కేపైపోవడమే...! ముఖ్యంగా అబ్బాయిలు...అమ్మాయిలకు ఫోజులిస్తూ...బిల్డప్పులుకొడుతూ ఉంటారే...వారి దగ్గర పెన్నులు నొక్కేయడం చాలా సులభం. అంతేకాక వాళ్ల పెన్నులు చాలా కాస్ట్‌లీగానూ ఉంటాయి. పాపం! అడిగితే కాదనలేరు. ఎవరన్నా అమ్మాయిలు చూస్తుండగా అడిగితే తిరుగులేదు. ఫోజుకోసమన్నా ఇచ్చేస్తారు. ఆ తరువాత మనల్నే చూస్తూ ఉండలేరు. బిజీ కదా. అందుకే నేనెంచుకునేది వీరినే......."అని చెప్పుకుంటూనే పోతున్నాడు రాజేష్. విస్తుపోవడం నా వంతైంది. "పెన్ను లేదా" అనడిగే లెక్చరర్‌లకు "మేం తెచ్చాం సార్...ఎవరో అడిగి తీసేసుకున్నారు" అని సంజాయిషీ చెబుతున్న మా క్లాస్ మేట్స్ రాజ్ సంతోష్‌ల మాటలు గుర్తొచ్చాయి.

ఏదేమైనా....ఇలా పెన్నులు పోగొట్టుకుని కాలేజీకొస్తే లెక్చరర్‌తో క్లాసు తప్పదు మరి! ఏంటీ...ప్రెస్టీజ్ ప్రాబ్లమా...? ఏం చేస్తాం భరించాల్సిందే మరి!

సినిమారంగంలో నూతన్‌ప్రసాద్‌ది ఒక తరహా శైలి. ఆ ప్రత్యేక తరహా శైలి, ఎన్ని కష్టాలొచ్చినా చెక్కుచెదరక నిలబడేతత్వం అయనను ఇప్పటికీ సినిమాఫీల్డ్‌లోనే ఉండేట్లు చేశాయి. "నూటొక్కజిల్లాల అందగాణ్ణి", "దేశం చాలా క్లిష్ట పరిస్థితిలో ఉంది" లాంటి గుర్తుండే మేనరిజమ్స్‌తో చాలాకాలం కొనసాగారు. నూతన్‌ప్రసాద్ చెబుతున్న తన అనుభవాలు, అనుభూతులు విందాం.

చందు

ఎప్పటికీ నూతనుడు నూతనప్రసాద్

యన్ టి.ఆర్., సొంత బేనర్‌లో రూపొందుతున్న 'రౌడీ రాముడు కొంటె కృష్ణుడు'లో వేషం ఇచ్చారు. ఆయన సొంత నిర్మాణ సంస్థలో నటించడం అదే తొలిసారి. మొదటిరోజు షూటింగ్‌లో డైలాగ్స్ మామూలుగా చెబుతుంటే నెల్లూరు యాసలో చెప్పండని రామారావుగారు అన్నారు. నాకు తెలియని యాసలో చెబితే డైలాగ్స్ ఎక్కడ అడ్డుపడతాయోనన్న భయంతో క్షమించమన్నాను. అవుడోర్ షూటింగ్‌కు కాశ్మీర్ వెళ్ళాం. హీరో, విలన్ ఒక నిధి కోసం వెదికే సన్నివేశం అది. దట్టమైన మంచున్న ప్రాంతం కావడంతో కాళ్ళు తొడలవరకూ కూరుకుపోతున్నాయి. కష్టపడి కాలు తీసి మళ్ళీ అడుగేస్తే మళ్ళీ అదే తంతు.. ఈ అవస్థతో పడలేక 'ఈ నిధి కోసం వెతికేదాని కన్నా నెల్లూరులో చింతపండు వ్యాపారం బాగున్నట్టుంది కదా..' అంటే హాస్య ప్రియులైన రామారావుగారు పెద్ద పెట్టున నవ్వేశారు. ఒక క్షణం ఆగి ఈ డైలాగ్ ఇక్కడొద్దు.. అన్నారు. నేను షాక్ అయ్యాను. ఎందుకొద్దన్నారో తెలియదు. ఆయన్నడిగే హక్కూ లేదు.. అర్హతా లేదు... వయస్సూ లేదు... నాలుగు రోజుల తర్వాత కాశ్మీరులో వేరే సీన్ చేస్తున్నప్పుడు, "బ్రదర్ మొన్న ఏదో డైలాగ్ చెప్పారు. అదే నెల్లూరు... చింతపండు...అని ఆ డైలాగ్ ఈ సీన్‌లో చెప్పండి" అన్నారు. తెల్ల మొహం వేసి ఆయనకేసి చూశా. "మొన్న నేనొద్దన్నప్పుడు ఎంత బాధపడి ఉంటారో నాకు తెలుసు. అది పాసింగ్ షాట్. ఎడిటింగ్ టేబుల్ మీద కట్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాలో కీలకమైన సన్నివేశం ఇది. కట్టయ్యే అవకాశమే లేదని' అన్నారు. పురాణ పురుషుడు ఎన్.టి.ఆర్.కున్న దూరదృష్టి ఆ రోజు తెలిసింది. ఆ సినిమా రిలీజైన తర్వాత వేరే

షూటింగ్‌లో మేమిద్దరం కలిశాం. ఆయనకు పాదాభివందనం చేసి నా పనిలో నేనున్నాను. ఎక్కడా నూతన్ ప్రసాద్ అని పిలిపించి 'మన సినిమాలో మీ ప్రతి బిట్టూ పేలిందని' అభినందించారు. తాగమని గోల్డ్ కాయిన్ యాపిల్ జ్యూస్ ఇచ్చి పక్కనే కూర్చోబెట్టుకుని కె.వి. రెడ్డిగారితో ఆయన అనుభవాలను పంచారు. ఇంతే పట్టుదలతో కష్టపడి నటిస్తే ఇండస్ట్రీలో నిలబడతారన్నారు. రామారావుగారేంటి? నూతన్ ప్రసాద్‌ను పక్కన కూర్చోపెట్టుకోవడమేంటి! ఇంతసేపు కబుర్లు చెప్పడమేంటని! యూనిట్ అంతా ఆశ్చర్యపోయింది. అప్పటికే గంటన్నర సమయం కబుర్లతో సాగిపోయింది. షాట్ రెడీ అవడంతో మేమిద్దరం సన్నివేశంలో లీనమైపోయాము. తోటి కళాకారుడిగా నాపట్ల ఆరోజు ఆయన చూపించిన ప్రేమ ఈనాటికీ మర్చిపోలేను.

సినిమాలోకి రాకముందు...

ఉద్యోగం కోనమని 1964లో నాగార్జునసాగర్ వెళ్ళి అక్కడ అష్టకష్టాలు పడుతున్న సమయంలో ఒకాయన చేరదీసి ఆశ్రయమిచ్చారు. ఆయనింట్లో ఊరికినే భోజనం చేయడం ఇష్టంలేక ఆయన పిల్లలకి ట్యూషన్ చెబుతున్నాను. ఇలా ఉండగా ఛీఫ్ ఇంజనీర్ కెనాల్స్ ఆఫీసులో ఒక ఇంటర్వ్యూ వచ్చింది. ఆ ఉద్యోగం వచ్చి ఆరునెల్లో లేదా సంవత్సరమో చేస్తే పర్మినెంట్ అవుతుంది. జీవితంలో ఇదొక గొప్ప అవకాశంగా భావించాను. ఉన్న ఒక్క పోస్టుకి కేవలం ఇద్దరమే అభ్యర్థులం. మామూలుగా ఈ రోజుల్లో అయితే ఒక పోస్టుకి రెండువేల మంది పోటీ పడే పరిస్థితి. ఇంటర్వ్యూ అయిపోయింది. నాకు 86, ఇంకో అభ్యర్థికి 54 మార్కులొచ్చాయని ఆఫీసులో తెలిసిన వాళ్ళు చెప్పారు. వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలో కలిపి వచ్చిన మార్కులవి. మెరిట్ అయిన నన్ను పక్కనపెట్టి అతనికి అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చారు. ఇది జీవితానికి సంబంధించిన విషయం. ఒక రోజుతో పోయేదికాదు. చాలా బాధపడ్డా. దీంతో జ్వరం కూడా వచ్చింది. అప్పటికి నాకు పద్దెనిమిది సంవత్సరాలు. ఆవేశం కానివ్వండీ, ఆక్రోశం కానివ్వండి నన్ను ఇంటర్వ్యూ చేసిన ఆఫీసర్ ఇంటికెళ్ళాను. అక్కడ లేరంటే ఆఫీసుకెళ్ళి నాకు 86 మార్కులు వచ్చాయన్నారు. కానీ 54 మార్కులొచ్చినతనికి పోస్టింగ్ ఇచ్చారేంటండీ అంటే ఆయన జాలిగా మొహం పెట్టి 'అవును బాబూ అతను లోకల్(ముల్కీ) అభ్యర్థి కావడంతో అతనికి ప్రాధాన్యత ఇచ్చామని' అన్నారు. కాదు సార్ స్థానికులకే ఉద్యోగం ఇవ్వాలని అనుకున్నప్పుడు అతనికే ఇచ్చేస్తే బాగుండేది కదా! మళ్ళీ వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ దేనికి సార్. రోజుకి మూడు రూపాయిల చొప్పున సంపాదిస్తున్న ఉద్యోగాన్ని వదిలిపెట్టి పర్మినెంట్ ఉద్యోగం కదా అని ఇక్కడికొచ్చాను. ఐదు రోజులపాటు ఈ ఉద్యోగం చుట్టూ తిరిగి 15 రూపాయిలు నష్టపోయాను సార్ అంటే... ఆయనకు తలకొట్టేసినట్టైంది. (నా మీద ఆయనకెటువంటీ వ్యక్తిగత ద్వేషమూ లేదు. రూల్ ప్రకారం చేశారు) అప్పుడాయన పది నిముషాలపాటు ఆలోచించి అసిస్టెంట్‌ను పిలిచి 'మన ఆఫీసులో లీవ్ వేకెన్సీస్ ఏమన్నా ఉన్నాయా అని అడిగారు'. 25 రోజులున్నాయని చెప్పారు. 'ఆ లీవ్ వేకెన్సీలో ఆయన్ని వేయండని' చెప్పారు. ఈ ఉద్యోగం వస్తే లైఫ్ సెటిలవుతుందని అనుకున్నాను. 35 సంవత్సరాలపాటు ఈ శాఖలో నా జీవితం ఉంటుందనుకున్నాను. మీరు 25 రోజులకు పరిమితం చేస్తున్నారు. ప్రతిభకు గుర్తింపులేకుండా చేశారు. నేను చేయను సార్ అన్నాను. 'ఈ 25 రోజులకి 125 రూపాయిలిస్తారు. నా మాట విని పనిచేయి అని' ఆ మహానుభావుడు అనడంతో కాదనలేక చేశాను. ఏది ఏమైనా ఈ సంఘటన మర్చిపోలేను. ఏ రూలైనా కానీయండి ప్రతిభ చంపబడటం నన్ను చాలా బాధించింది. రిజర్వేషన్ విషయం అనుకోండి అది యథాతథంగా కొనసాగించాల్సిందే. వెనుకబడినవారిని ముందుకు తీసుకురావాల్సిందే. దాన్ని ఎవరూ కాదను. కానీ ఉద్యోగాన్వేషణలో నాకిది మరిచిపోలేని విషయం.

ఆ రోజుల్లో నటులంటే వారే...!

యస్.వి. రంగారావు గారంటే చాలా బాగా ఇష్టం. ఆయన మంచి పర్సనాల్టీగానీ, వాయిస్‌గానీ... ఒకటేంటి అన్నిటి మేళవింపే ఆయన. అయితే 'కన్యాశుల్కం' చిత్రంలో గోవిందరాజు, సుబ్బారావుగారు లుబ్ధావధానులు పాత్ర వేశారు. అందులో ఆయన పెర్ఫార్మెన్స్ చూసిన తర్వాత యాక్టింగ్ అంటే అర్థం అయింది. ఎఫెక్ట్‌లెస్ యాక్టింగ్ అన్నమాట. పాత్రలో జీవించాడనిపించింది. దీంతో యాక్టింగ్ పట్ల నాకున్న అభిప్రాయాలు తారుమారయ్యాయి. అంతకు ముందు వరకూ నా దృష్టిలో యస్.వి.ఆరే తప్ప వేరే నటుడు లేడు. కన్యాశుల్కం చూసిన తర్వాత గోవిందరాజుల సుబ్బారావుగారు కూడా నా మైండ్‌లోకి వచ్చి కూర్చున్నారు.

(వచ్చేవారం మరిన్ని కబుర్లు చదువుదాం)

వాటిని సంపాదించేదెలా!

ఇదిగో ఈ చిట్టి ఎలుకకు కింద గజిబిజి దారుల్లో వున్న విలువైన వస్తువులన్నీ కావాలంట. మీరు దారి కనిపెట్టగలరేమో చూడండి.



అవేంటో కనిపెట్టాలోచ్

హేయ్! ఇది నేను రోజూ బొజ్జునే మంచం. దుప్పటి కింద ఎన్ని అక్షరాలు దాక్కున్నాయో చూశారుగా. వాటిలో మన నిద్రకు, ఆరోగ్యానికి సంబంధించిన పదాలు 15 వున్నాయి. వాటిని కనిపెట్టండి చూద్దాం. జవాబులు కావాలంటే పైవారం వరకూ ఆగాల్సిందే.



చిన్నారి చిత్రకారులు



ఎం.అవినాష్,
శ్రీ సరస్వతి విద్యామందిర్,
కంచరాం,
శ్రీకాకుళం.



ఆరూరి శ్రీకాంత్,
6వ తరగతి,
విజయవాణి విద్యానికేతన్,
వెలిమినేడు, నల్లగొండ.



ఎం.కళ్యాణి,
7వ తరగతి,
ఎ.పి.ఆర్ మధిర,
ఖమ్మం.

మీరూ బొమ్మలు వేస్తారా!

నేస్తాలూ! పైన కొందరు మిత్రులు వేసిన బొమ్మలు చూశారుగా. ఎంత బావున్నాయో కదూ. మీరు కూడా చక్కటి బొమ్మలు పంపితే ప్రచురిస్తాం.

మా చిరునామా: చిన్నారి చిత్రకారులు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

4.9.05 కు సరైన సమాధానం రాసినవారు

ఎల్.సుందర్ నాయక్ (10), బి.అంజన్ నాయక్ (10), డి.నరేష్ నాయక్ (10), డి. భాస్కర్ నాయక్ (9), సతీష్‌చారి (10), బి. శేఖర్ రఘు నాయక్ (10), జనగామ. ఇ.రవికుమార్, బొంతగట్టు నాగారం. ఆలూరు రాజా (6), పొట్టేపాలెం. వి.వంశీ (10), రాపూరు. ఎ.ఉమామహేశ్వరరావు (6), బొండపల్లి. జొన్నాడ చిన్నయనాయుడు (7), పల్లెర్లమూడి. బి.శరణ్య (10), బొబ్బిలి. దుస్సా అక్షయ్ కుమార్ (5), జనగామ. ఆర్.రాకేష్‌అను (10), ధన్నారం. బి.ప్రతాప్, చర్ల. తాళ్లపల్లి సురేందర్ గౌడ్, బొంతగట్టునాగారం. బి.సుప్రజ (8), పి.హంసమ్మ (8),మహబూబ్‌నగర్. ఎం.యామిని (4), నంద్యాల్. ఎం.డి. హమీద్ (7), ఎం.డి. మాలిక్ (9), మూసాపేట్. జి.నిఖిత (5), నుక్తల్. ఆసోదు చౌదరి (6), కూనపరాజు పర్వ, కృష్ణా. కె.శ్రీతన్మయ (3), గుంటూరు. జి.సాయిభరత్‌రెడ్డి (7), మోదుకూరు. కె.రాజీవ్‌గాంధీ (10), రొంపిమళ్ల. జి.పరశురాం (10), వేములపల్లి. జి.ప్రియాంక (7), వైరా. పి.పవిత్ర (9), వి.బ్రహ్మం (8), బుద్ధారం. ఆర్.తిర్మల్ నాయక్ (10), ఆర్.చందు (10), మన్ననూర్. ఎస్.కేశవమూర్తి (2), ఆదోని. కొత్తపల్లి శిశిరశ్రీ, వినుకొండ. ముండ్రు మనోహర్ (7), కె.సాహెబ్, వేల్పూరు. రాళ్లబండి సౌందర్య (8), శ్రీరాంపూర్. ఎం.నారాయణరాజు (6), జి.మాడుగుల.డి.విజయ్ (7), మందస. మాతంగి మౌనిక (7), కోదాడ. ఎస్.శృతి (8), హన్మకొండ. కె.విజయ్‌కృష్ణ (5), మధిర. బి.స్టాలిన్ (6), వైరా. జి.సాయిసృజన్ (9), ఒంగోలు. జి.బసవరాజ్ (10), ధన్వాడ. పి.భరత్‌కుమార్ (6), వనపర్తి. ఎం.క్రాంతి (8), వి.సుమంత్ (6), అద్దంకి. ఎం.దుర్గ అఖిల్ (4), విశాఖ. కె.ప్రదీప్‌కుమార్ (8), విజయవాడ. యు.యు.బాబు నరేంద్ర ప్రసాద్ (8), టికె. సృజన (9), బి.రవితేజయాదవ్ (10), జి.విజయ్ ప్రకాశ్ (10), యు.రాజశేఖర్ (10), యం.అనుదీప్ (10), కె.మాలిక్‌భాష (10), వి. మంజునాథ్ (10), యు.యం.అనిల్ (10), కె.విజయ్‌కుమార్ (10), యం.అమ్రేష్ (10), యం.రమేష్ (10), యు.భీమలింగ (10), యు.ఈరన్న (10), కె.మజార్ హుస్సేన్ (10), బి.నరసింహులు (10), టి.యం.డి. నాసిక్ (10), యం.ప్రసాద్ (10), జి.నాగేష్ (10), యు.ఎస్.అనిల్ (10), ఎమ్మిగనూరు.

(బ్రాకెట్ లోని అంకె వారు చదువుతున్న తరగతి.)

11.9.05 సమాధానం:
కోనేరు హంపి



హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో తెలుసా! అయితే వెంటనే కార్డు మీద రాసేసి పోస్ట్ చెయ్యండే. మా చిరునామా: వీరి వీరి గుమ్మడి పండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

రంగులు పులిమితే...

ఎన్ని వున్నాయి?





గుల్ల కాంతారావు

ఇప్పడంత లేదుగానీ...ఒకప్పడు ఇంజనీరంటే, ఇంజనీర్ చదువంటే ఒక విధమైన క్రేజ్. ఇప్పడూ ఆ క్రేజ్ అంతోఇంతో ఉంది. ఎంసెట్ హర్డిల్ దూకి ఒక ర్యాంకుపుచ్చుకుని, కౌన్సిలింగ్ గ్రౌండ్‌లో నెగ్గుకొచ్చి సీటు సంపాదించడమిప్పటికయ్యింది. తమనుకున్నదో, ఇప్పటికిది దక్కిందనుకున్నదో కాలేజీలో చేరడం, రూమ్‌లు ఎతుక్కోవడం, పుస్తకాలు కొనుక్కోవడం కూడా అయ్యింది. రెండో కౌన్సిలింగ్ అయి ఇంజినీరింగ్ క్లాసులకు మూడోబెల్ కొట్టారు. తల్లిదండ్రుల ఆశలకు, విద్యార్థి ఆకాంక్షలకు లంకె కుదిరిందో లేదో గానీ...బెల్ కొట్టేశారు. ఇక చదవటం మొదలెట్టడమే మరి!

కొత్త ముఖాలు... సరికొత్త పరిచయాలు... కొత్త వాతావరణం... ప్యాషన్లు... దుస్తులు... అమాయక చూపులు... కేరింతలు... ఇలా కలగాపులగంగా ఉండే పరిస్థితుల మధ్య సతమతమవుతూ అడుగు పెడుతున్నారు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు. నగర వాతావరణం పూర్తిగా తెలియని విద్యార్థులు బితుకుబితుకు మంటూ బిత్తరు చూపులతో క్యాంప్‌లోపలికి ప్రవేశిస్తుండగా, అప్పటికే కొంత పరిచయమున్నవారు వారికంటే కొంచెం వేగంగా అడుగులు వేస్తున్నారు. నగర వాతావరణానికి అలవాటుపడ్డ విద్యార్థులు హాయ్..హాయ్ అంటూ పలకరిస్తూ దూసుకుపోతున్నారు ఇదీ ఇంజనీరింగ్ కాలేజీల క్యాంపస్‌ల్లో కొత్త విద్యాసంవత్సరం సీన్. భాష, అలవాట్లు, సంప్రదాయాలు, చదివే పద్ధతి, క్లాసులో బోధన తీరు ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తివిద్యాకోర్సుల కోసం గ్రామీణ

ఇంజనీరింగ్ క్లాసులకు థర్డ్‌బెల్!



ప్రాంతాల నుండి నగరాలకు వచ్చే విద్యార్థులకు ఇదంతా ఒకింత ఆశ్చర్యకరంగానే కన్పించవచ్చు. సంస్కృతులు, వేషభాషలు, కట్టుబట్టలు గందరగోళానికి గురిచేయవచ్చు. నగర అలవాట్లకు అప్పటికే అలవాటుపడినవారు అందరితో కలిసిపోవడం, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు ఆ పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నారు. డబ్బును వెదజల్లగల్గే ఉన్నత వర్గాల విద్యార్థులు జోరుగా...హుషారుగా చలాకిగా కన్పిస్తుంటారు. అమాయకంగా, పేలవంగా కన్పిస్తే తననెక్కడ చిన్నచూపు చూస్తారేమోనని ఆత్మన్యూనతకు గురై విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకుంటున్న విద్యార్థులూ లేకపోలేదు. వాళ్లు తమ వాస్తవ జీవితాన్ని, కుటుంబ నేపథ్యాన్ని మర్చిపోయి ప్రవర్తిస్తుంటారు. తమ సామాజిక పునాదులు గురించి అవగాహన కల్గిన వాళ్లు ఇలాంటి కొత్త పద్ధతులకు అలవాడుపడరు.

భలే మంచి చదువుబేరమూ...!

సమాజ హితం పట్టని శక్తులు రియల్ ఎస్టేట్ రంగం కంటే విద్యనే పెద్ద వ్యాపారంగా మలుచుకొని లాభాలు సంపాదిస్తున్నారు. లాభాపేక్షతో చేసే ఏ వ్యాపారానికైనా సామాజిక ప్రయోజనాలు, విలువలు పట్టవని కారల్ మార్క్స్ ఏనాడో చెప్పారు. అలాంటి ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాలకు జేబులు దండిగా నిండకపోవడంతో ఆ ఖాళీలను నింపడానికి ఒకవైపు కౌన్సిలింగ్ కొనసాగిస్తూనే...మరోవైపు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నాయి. కొన్ని కాలేజీల్లో ఈ వారం, మరికొన్ని కాలేజీల్లో రాబోయే వారాల్లో క్లాసులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వమే ప్రయివేటు విద్యను ప్రోత్సహించడంతో ఫక్తు వ్యాపారవస్తువుగా మారిపోయింది. ప్రయివేటు యాజమాన్యాలు వసూలు చేస్తున్న ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేదు. కాలేజీల పనితీరుపై ఎటువంటి పరిశీలనలేదు. అవసరమున్నా లేకున్నా దరఖాస్తు పెట్టిందే తడవుగా ఎఐసిటిఇ కొత్త కాలేజీలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరుచేస్తూనేవుంది. గత ఏడాది దాదాపు 25 వేల సీట్లు మిగిలిపోయినా ఈ ఏడాది మరికొన్ని కాలేజీలకు ఎఐసిటిఇ అనుమతి మంజూరు ఇచ్చింది. ఈ ఏడాది 1,14,946 మంది విద్యార్థులు ఎంసెట్‌కు హాజరుకాగా 84,676 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో మొత్తం సీట్లు దాదాపు 85 వేలకు పైగా ఉన్నాయి. అర్హత సాధించినవారికంటే కాలేజీలో సీట్లే ఎక్కువగా ఉన్నాయి. అవసరాలతో సంబంధంలేకుండా ప్రయివేటు కాలేజీల అనుమతి మంజూరు వెనుక బహుళజాతి సంస్థల ప్రయోజనం దాగివుంది.



ఎక్కువ మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లను తయారుచేస్తే కారుచౌకగా వారిచేత పనిచేయించుకోవచ్చని దుర్బుద్ధివుంది. వారికనుసన్నల్లో నడిచే పాలకులు అందుకు అనుగుణంగానే ఇంజనీర్లను ఉత్పత్తి చేస్తున్నారు. అందుకే విద్యా ప్రమాణాలతో నిమిత్తం లేకుండా, నిర్దేశించిన ఫీజులు కంటే ఎక్కువ వసూలు చేసినా ఆ కాలేజీల జోలికి ప్రభుత్వం వెళ్లడంలేదు. "కాలేజీలో ప్రవేశించిన తరువాత ఇంకెక్కడికి పోతావు బిడ్డా" అన్నట్లు ముక్కుపిండి బిల్డింగ్ ఫీజు, లైబ్రరీ, ఇతర ఫీజులు వసూలు చేస్తున్నాయి.

"మా వాడు ఇంజనీరింగోయ్!"

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఏ కోర్సులు చదివితే ఉపాధి ఉంటుందో ఆ కోర్సులవైపు మొగ్గు చూపడం సహజమైనప్పటికీ, ఇంజనీరింగ్ విద్యార్థి ఇంట్లో ఉండడమనేది సామాజిక హోదాగా మారిపోయింది. ఇంజనీరింగ్‌ను కొనుక్కున్నామనే మాట చాటున తమ అబ్బాయి లేదా అమ్మాయి ఇంజనీరింగ్ చేస్తున్నారని గర్వంగా చెప్పుకోవడం జరుగుతుంది. లక్షలు ఖర్చుపెట్టి ఇంజనీరింగ్ ఎందుకు చదివించడమని చెప్పేవాళ్లు సైతం తమ పిల్లలను ఇంజనీరింగ్ చేయిస్తున్నారు. ఈ బలహీనతలను ఆసరా చేసుకొని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. దీంతో రాష్ట్రంలో కళాశాలల సంఖ్య బాగా పెరిగింది. దేశంలో 1342 ఇంజనీరింగ్ కళాశాలలు ఉంటే వాటిలో 248 కళాశాలలు మనరాష్ట్రంలోనివే. వసతుల్లో సగంపైగా నాసిరకం కళాశాలలున్నాయి. ఇంజనీరింగ్ విద్యా వ్యాపారం రియల్ ఎస్టేట్ కంటే లాభాలు తెచ్చే పెట్టే పెద్ద వ్యాపారంగా మారడంతో కొత్త కళాశాలల అనుమతి కోసం యాజమాన్యాలు పాకులాడుతున్నాయి. కళాశాలల్లో విద్యార్థులు సంఖ్యను పెంచి తమ లాభాలు పెంచుకునేందుకు

కటాఫ్ మార్కులు 48 నుండి 40కు ఇటీవల ప్రభుత్వం తగ్గించింది. వచ్చే ఏడాదినుండి ఈ కటాఫ్ అనేది లేకుండా చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోం దంటే ప్రభుత్వం ఎంత లొంగిపోతుందో అర్థమవుతోంది. ఇంజనీరింగ్‌లో దాదాపు 30కి పైగా బ్రాంచ్‌లు ఉన్నప్పటికీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్స్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, సివిల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి కోర్సుల వైపు విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ఆసక్తి వెనుక విదేశీ ఛాన్సుల "స్వీట్‌డ్రీమ్" ఉంది.

హల్లో ... కాబోయే ఇంజనీర్లూ...

విదేశాలకు వెళ్లి డాలర్లు సంపాదించి తమ పరిసర ప్రాంతాల్లో ఉన్నతంగా చూడబడాలనుకోవడంతోనే తమ జీవితం అయిపోలేదు. డాలర్ల మోజులోపడి తమ చదువుకు పరోక్షంగా సహకరించిన సమాజాన్ని మర్చిపోకూడదు. తన చదువుకు తల్లిదండ్రులే కాదు ఈ సమాజం, అందులో ప్రధానంగా ఏ అవకాశాలకు నోచుకోలేని, ఏ సౌకర్యాలు అనుభవించలేని, కనీస జీవనోపాధి కూడా లేని అభాగ్యుల భాగస్వామ్యం ఉందన్న విషయం విస్మరించకూడదు. ప్రజలు కట్టిన పన్నుల ఫలితమే ఉన్నత విద్యకు గుడ్డిలో మెల్లగానైనా కొంత భారాన్ని ప్రభుత్వం భరిస్తోంది. ఒక ఇంజనీరింగ్ విద్యార్థిపై అతని/ఆమె స్వంత డబ్బు కాక ప్రభుత్వం సుమారు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఆ సొమ్ము సర్కారు ఒడిలోనిది కాదు, శ్రమ జీవులది. ఆ సొమ్ముతో



చదివిన విద్యార్థులు విదేశాలకు వెళ్లి డబ్బులు సంపాదించడం కాదు. మాతృ దేశానికి తన సేవలు అందించాలి. కాబోయే ఇంజనీర్లుగా యంత్రాల మరమ్మతులు చేయడం... కొత్త కొత్త ప్రయోగాలు కనిపెట్టడమే కాదు. దుర్భరదారిద్ర్యాన్ని పెంచి పోషిస్తున్న ఈ సమాజాన్ని మరమ్మతు చేయాలి. అసమానతలు, అవమానాలతో కూడిన పీడితులకు అభివృద్ధి ఫలాలు అందేలా మీరు నేర్చుకొనే నైపుణ్యాన్ని ఉపయోగించాలి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్‌లు, కామెంట్ల పేరుతో కాలాన్ని వృథాచేయకుండా ఉంటే బాగుంటుంది. టీవీలు, ఛాటింగ్, సెల్‌ఫోన్లు, తిరుగుళ్లు ఇంజనీర్ అవ్వాలన్న కోరిక తీరకుండా చేస్తుందని వేరే చెప్పక్కర్లేదు. నిన్ను చదివించిన వారిని సంతోషపెట్టాలని భావించినట్టే, ఆ చదువుకు పరోక్షంగా సహకారమందించిన సమాజానికి సేవ చేయాలన్న సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి. యంత్రాలను మరమ్మతు చేసే ఇంజనీర్లకు, రోగాల్ని నయం చేసే డాక్టర్లకు ప్రస్తుతం కొరతలేదు. అసలు విషయం చెప్పాల్సివస్తే...ఇప్పటికే అనేకమంది ఇంజనీరింగ్ పట్టాదారులు నిరుద్యోగ సైన్యంలో ఉన్నారు. చివరకు ప్రయివేటో, కాంట్రాక్టో ఏదో ఒక ఉద్యోగానికి 2,500/- జీతానికి కూడా వెళ్లిపోతున్నారు. ఇలాంటి రోగగ్రస్త సమాజానికి చికిత్స చేసే వైద్యులు, మరమ్మతులు చేసే ఇంజనీర్లు కావాలి. మీ ఉన్నత చదువులకు, తద్వారా మీ కుటుంబాల సుఖ సంతోషాలకు పరోక్షంగా సహకరిస్తున్న కష్టజీవుల కన్నీళ్లను తుడిచి వారి రుణం తీర్చుకోవాలి. నిజమైన దేశభక్తి, శ్రమపట్ల గౌరవం గల విద్యార్థులు ఇంజనీర్లుగా కావాలని... ఆ దిశగా ఆలోచించి అడుగులు వేయాలని ఆశిద్దాం. ❀

సహకారం అవసరం

యద్దనపూడి నవకాంత్, ఫస్టియర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ, భువనగిరి

మిగతా కోర్సుల కంటే ఇంజనీరింగ్‌లో ఉపాధి అవకాశాలు ఎక్కువని ఈ కోర్సు చదువాలనుకున్నాను. అందరూ కంప్యూటర్ కోర్సులకి ప్రాధాన్యతనిస్తున్నారు. అందుకు భిన్నంగా ఉండాలనే ఈ బ్రాంచి ఎంచుకున్నాను. ఈ కోర్సైనా సద్వినియోగం చేసుకున్నదాన్ని బట్టే ఫలితాలుంటాయి. నాపై తల్లిదండ్రుల ఒత్తిడిలేదు. నేను డై మేకింగ్‌కి సంబంధించిన బ్రాంచి చదువుతానంటే మా నాన్న అదే ప్రయత్నం చేశారు. కానీ పరిస్థితులు ఆ కోర్సు దొరికేలా లేదు. దాంతో ఆ కోర్సుకి దగ్గరగా ఉన్న మెకానికల్ బ్రాంచిలోనే సీటు వచ్చింది. కనీసం ఆ కోర్సు చక్కగా చదవడానికి కాలేజీలో ఫ్యాకల్టీ బాగుండాలి. మాకు సీనియర్స్ నుండి సహకారం అవసరం. యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తేకూడదు. విద్యార్థుల ప్రశాంతతను దెబ్బతినకుండా యాజమాన్యాలు కృషి చేస్తే మంచిది. ర్యాగింగ్ లేకుండా చూడాలి.

ఇక్కడే స్థిరపడతా

హరిత, ఇసిఇ, థర్డియర్

ఇంజనీరింగ్ పూర్తయ్యాక విదేశాలకు వెళ్లే ఆలోచన నాకు లేదండి. ఇక్కడే ఏదన్నా ఉద్యోగంలో చేరతాను. ఉపాధి అవకాశాలు ఇంజనీరింగ్‌లో ఎక్కువ ఉండడంతో ఈ కోర్సు చదువుతున్నాను. స్థిరపడ్డాక ఇతరుల గురించి ఆలోచించవచ్చు. ముందు ఎవరి భవిష్యత్ వారు చూసుకుంటే తరువాత ఇతరుల గురించి ఆలోచించవచ్చు అనేది నా అభిప్రాయం.

హోదా ఉంటోంది

శ్రీశైలం యాదవ్, విద్యార్థి తండ్రి, నల్లకుంట, హైదరాబాద్

హోదా గల ఉద్యోగం దొరుకుతుంది కదా! అందుకే మా వాణ్ని ఇంజనీరింగ్ చదివిస్తున్నాను. పది మందిలో ఇంజనీర్ అని ప్రత్యేక గుర్తింపు ఉంటోంది. వీలైతే అబ్బాయి అమెరికాకు వెళ్లి ఉన్నత చదువులు చదువగల్గుతాడు. లేదంటే ఇక్కడే ఉండి పెద్ద ఉద్యోగం చెయ్యొచ్చు. ఇంజనీర్లు పెద్ద హోదాలో ఉంటూ ప్రాజెక్టులు లాంటివి కట్టి పదిమందిని ముందుకు నడిపిస్తారు. ఈ పనులన్నీ సమాజానికి ఉపయోగపడేవే. కాబట్టి వారు చేసే పనిని సమాజ ఉన్నతికి అని భావించాలి.

అతిసారం నుంచి రక్షణ పొందడం ఎలా?

నీటి కాలుష్యం, కలుషిత ఆహారం వల్ల ఎక్కువగా అతిసార వ్యాధి కన్పిస్తుంది.

ఇది వేసవిలోనూ, అధిక వర్షాల వల్ల రావచ్చును. వేసవిలో నీటి మడుగులు ఎండిపోయినందు వల్ల, కాలుష్యం పెరిగి వస్తుంది. వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న నీరంతా నీటి వనరులను చేరడం వల్ల అవి ప్రవహించే దారిలో ఉన్న కలుషిత కారకాలన్నీ నీటిలో కలిసిపోయి అతిసార వ్యాధికి దారితీయవచ్చును. చంటి పిల్లల్లో మరీ ముఖ్యంగా సీసాతో పాలు తాగే పిల్లల్లో ఈ వ్యాధి అధికంగా వస్తుంది. కారణం పాలసీసా శుభ్రంగా కడగనందువల్ల, కడగడానికి చాలా మంది ఇసుక ఉపయోగించడం. ఇలా చేయడం చాలా తప్పు. ఇసుకలో ఉన్న సూక్ష్మజీవులు ఈ వ్యాధిని కల్గిస్తాయి.

అతిసార వ్యాధి వచ్చినప్పుడు ఎక్కువగా నీళ్ళ విరేచనాలు అవుతాయి. చాలా మందిలో వాంతులు కూడా కన్పిస్తాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే తల తిరడగం, సొమ్మసిల్లి పడిపోవడం జరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో సరైన జాగ్రత్తలు పాటించాలి. ఆహారం కలుషితం కాకుండా సరైన రీతిలో మూతలు పెట్టి ఉంచాలి. తద్వారా ఈగలు, దోమలు, బొద్దింకలు తినేవాటి మీద వాలవు. ఇవి రోగాలు కలుగజేయుడానికి వాహకాలుగా ఉపయోగపడతాయి. ఇవి మలమూత్రాల మీద, కుళ్ళిపోయిన పదార్థాల మీద వాలినప్పుడు రోగాలను కలుగచేసే సూక్ష్మజీవులు వాటి కాళ్ళకు అంటుకుంటాయి. అవి మరలా ఆహార పదార్థాలపై వాలినప్పుడు ఆ సూక్ష్మజీవులు ఆహార పదార్థాలకు అంటుకుంటాయి. మనం వాటిని తిన్నప్పుడు నోటి ద్వారా మన శరీరంలోకి చేరతాయి. కాబట్టి అనేక రోగాలు కలుగజేయడానికి కారణం అవుతాయి. నీటిని కూడా శుభ్రమైన పాత్రలో పట్టుకోవాలి. ఫిల్టర్ చేసిన, మరిగించి చల్లార్చిన నీటిని వాడటం శ్రేయస్కరం. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలి. ఇంటి చుట్టూ చెత్త, చెదారం ఉండకుండా శుభ్రపరచుకోవాలి. మలవిసర్జన తర్వాత, భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి. వంటకు ఉపయోగించే ఆకు కూరలు, కూరగాయలు శుభ్రంగా కడగాలి. నిల్వ ఉన్న ఆహారం, మగ్గిన, కుళ్ళిన పళ్ళను తినకూడదు. వేసవికాలంలో ఎక్కువగా మసాలా వేసిన ఆహారాన్ని, మాంసాహారాన్ని తినడం మంచిదికాదు. దీని వల్ల జీర్ణకోశంలో ఎక్కువగా సంకోచ వ్యాకోచాలు జరిగి అతిసారకు దారి తీయవచ్చు.



ఇకపోతే నిత్యం ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమం. మనం వాడే నీరు ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయో గమనించాలి. పైపుల ద్వారా నీటి సరఫరా ఉంటే భయపడవలసిన పనిలేదు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా కంగారు పడవలసిన పనిలేదు. ఎందుకంటే వారు తరచుగా బ్లీచింగ్ చేస్తారు కనుక. ఎటొచ్చీ సమస్య అంతా గ్రామాలలోనే కన్పిస్తుంది. అక్కడ బావులు, చెరువులు, కాలువలు ఉండటమే కారణం. చెరువులు లేదా కాల్వల నుంచి నీరు తెచ్చుకున్నట్లయితే బ్లీచింగ్ పౌడర్ కానీ, క్లోరిన్ బిళ్ళలు కానీ ఉపయోగించాలి.

ఒక బిందె నీళ్ళలో ఒక క్లోరిన్ బిళ్ళవేసి కనీసం అరగంట ఆగి ఆ నీటిని తాగాలి. బావినీటిలో బ్లీచింగ్ కలపాలంటే ముందురోజు రాత్రి వేసి తరువాత రోజు ఉదయం నుంచి నీరు వాడాలి. బావుల చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలి. నీరు తోడడానికి పరిశుభ్రమైన బకెట్‌ను వాడాలి. బావి చుట్టూ పళ్ళెంలాంటిది కట్టాలి. లెట్రిన్ ట్యాంకు కనీసం 25 అడుగుల దూరంలో ఉండాలి. ఈ జాగ్రత్తలన్నీ పాటిస్తే నీరు కలుషితం కాకుండా చూడవచ్చు. తద్వారా అతిసార రాకుండా చేయవచ్చు.

అతిసార వ్యాధి వస్తే కాచి చల్లార్చిన నీటిలో చారెడు పంచదార, కొంచెం ఉప్పు వేసిన నీటిని తాగాలి. లేదా ఓ.ఆర్.ఎస్. మిశ్రమాన్ని నీళ్ళలో కలిపి తాగాలి. అతిసార వచ్చినప్పుడు శరీరం నుంచి నీరు, లవణాలు ఎక్కువగా నష్టమవుతాయి. కాబట్టి శరీరం నిర్జలీకరణకు గురవుతుంది. కాబట్టి శరీరాన్ని రీహైడ్రేట్ చేయడానికి ఈ ద్రావణాన్ని ఎక్కువగా తాగాలి.

వీటికితోడు కొబ్బరినీరు, గంజి, పప్పు ఉడికించిన నీరు, పలుచని మజ్జిగ తీసుకోవడం చాలా మంచిది.

అతిసార వచ్చినప్పుడు డాక్టర్‌ను సంప్రదించకుండా ఇవి మాత్రమే వాడితే సరిపోదు. ఇవి ఆహారం కింద తీసుకోవాలి. మందులు కూడా వాడాలి. అతిసార అనేది ఇన్‌ఫెక్షన్ కాబట్టి యాంటీబయాటిక్స్ రాస్తారు. కాబట్టి అతిసార వచ్చిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలి.



కథ

సి.హెచ్. కాశీ విశ్వనాథ్

"నీకెందుకు? వచ్చే ఎలక్షన్లో ఉపసర్పంచ్ అవుతావు. నా మాటిను! తుర్కోల్ల ఓట్లన్నీ నువ్వేయించుకో! మాదిగోల్ల ఓట్లన్నీ నాకొత్తయ్! మల్లా ఎప్పటిలాగే వచ్చిన నిధులు వాటాలేసుకుందాం! ఏమంటావ్!" అంటూ సర్పంచ్ సలీం వైపు చూశాడు. ఈ ఛోటా నాయకులు బడానాయకుల నకలు. ఇలాంటి వాళ్లతో ఎలక్షన్లొస్తే ఏవిటి సంగతి ...?

ఎన్నికలొచ్చేస్తున్నాయ్... జాగ్రత్త...!

ఆ తుర్కోల్ల మురికినీరు మా ఇల్ల మీదగా పోవాలా..! ఆల్ల నీల్లు అటే పోవాలా...! మా నీల్లు ఇటే ఎల్లాల...! ఎవురైనా అడ్డమొత్తే తలకాయలు తెగుతాయ్...!" అంటూ మాదిగ సాల్మన్ ఊగిపోతున్నాడు.

"ఇల్లలో ముర్కినీల్లు నిల్చిపోయి ఉండలేకపోతున్నం... నీల్లన్నాక పల్లానికి పోతయిగానీ పైకెక్కుతయ్యా! గీ బద్మాష్ ఏం మాట్లాడుతుండు" అంటూ ముస్లిం మహిళలు ఒక్కపెట్టున లేచారు.

సరిగ్గా ఏడాది కిందట గ్రామ సర్పంచ్ ఎంకన్న మదిలో మెదిలిన దుర్మార్గపు ఆలోచనలకు ప్రతిరూపంలా... గ్రామంలో మతకలహాలు గుప్పుమన్నాయి. గడిచిన మూడేళ్లలో గ్రామపంచాయతీ నిధులు మొత్తం దిగమింగాడు ఎంకన్న. ప్రజలకు కనీస వసతులు కరువయ్యాయి. దాంతో వారు 'ప్రభుత్వం మంజూరుచేసిన నిధులేమయ్యాయి'అని ఎంకన్నను నిలదీయడం మొదలెట్టారు. వీరిలాగే విజృంభిస్తే వచ్చే నిధులు ఆగిపోయే ప్రమాదముందని అతడు గ్రహించాడు. అనుకున్నదే తడవుగా ...

దళితులను రెచ్చగొట్టాడు. మరోవైపు ముస్లిముల వద్ద మొసలి కన్నీరు కార్చాడు. 'ఎంత చెప్పినా దళితులు వినడం లేదు' అని వారెదుట వాపోయాడు. రెండు కులాల మధ్య చిచ్చుపెట్టాడు. దీంతో దళితులకు, ముస్లిములకు మధ్య ఘర్షణ తీవ్రమైంది. తలకాయలు పగలగొట్టుకునేంత దాకా వచ్చింది. ఎవరో పోలీసులకు ఫోన్ చేశారు. ఖాకీలు రంగంలోకి దిగారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఊళ్లో జనం రెండువర్గాలుగా చీలిపోయారు. ఎవరికి వారు కత్తులు నూరుతున్నారు. ఏ క్షణంలో ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనన్న భయంతో ఆడవాళ్లూ, పిల్లలూ తలుపులు మూసుకుని ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కూర్చున్నారు.

అర్ధరాత్రి 12 గంటలు

గ్రామ సర్పంచ్ ఎంకన్న ఇంట్లో...

విందు!. ఇరుపక్షాలవారూ కూర్చుని మందుకొడుతున్నారు. వాడిగా వేడిగా చర్చిస్తున్నారు. వ్యవహారమెంతకీ తెగడంలేదు.

"చూడు సలీం భాయ్...! ఆ మురుగు కాల్వల పని నువ్వొదులుకోవాలి...! ఆ రెండు లక్షల పనిని మాదిగ సాల్మనుకిచ్చేద్దాం. ఇంతకు మించి ఈ సమస్యకిక పరిష్కారం లేదు. నువ్వుకాదంటే ఊరంతా నెత్తురు పారుద్ది...!" అంటూ సర్పంచ్ ఎంకన్న గ్లాసులోని మందు తాగి గొంతు సవరించుకున్నాడు.

ఆ మాటలకు సలీం ఉలిక్కిపడ్డాడు.

"నేనెందుకొదులుకోవాలి భాయ్! నాకేమవసరం? మన ఒప్పందం ప్రకారం నా వాటా కిందొచ్చిన పనినే నే జేస్తున్న. మీ పనులేమన్నా అడిగానా!" అంటూ మొహం మాడ్చుకున్నాడు.

ఆ రెండు లక్షల పనెలాగైనా కొట్టేయాలని



సర్పంచ్ భావిస్తున్నాడు. అందుకు తన తాబేదారు సాల్మన్ను ముగ్గులోకి దించాడు. అతని పేరుమీద తాను నొక్కేయ్యాలని సర్పంచ్ దురాలోచన.

"నీకెందుకు? వచ్చే ఎలక్షన్లో ఉపసర్పంచ్ అవుతావు. నా మాటిను! తుర్కోల్ల ఓట్లన్నీ నువ్వేయించుకో! మాదిగోల్ల ఓట్లన్నీ నాకొత్తయ్! అలా కాకుండా మనం మనం కొట్లాడుకుంటుంటే మన మధ్య నిలబడ్డాడే బలహీన వర్గాల నాయకుడు భాస్కరావు గెలిచి పోతాడు. అసలు వాడి ప్రయత్నమైన ఊరి ఐక్యతను చెడగొట్టడానికే కదా ఈ కొట్లాట పెట్టింది. మనమే మళ్లా గెలిస్తే ఎప్పటిలాగే వచ్చిన నిధులు వాటాలేసుకుందాం! ఏమంటావ్!" అంటూ సర్పంచ్ సలీం వైపు చూశాడు.

సర్పంచ్ మాట కాదంటే మొదటికే మోసమొస్తుందని భావించిన సలీం అయిష్టంగానైనా మురుగు కాల్వల పనొదులుకోవడానికి సిద్ధపడ్డాడు. అందరూ పీకల్లోతున తాగి ఎవరి దారిన వాళ్లు పోయారు.

మురుగునీళ్ల వ్యవహారం పాకానికొచ్చింది.

"ఇయ్యాల నీ సంగతి తేలుత్తాను నీయవ్వ!" అంటూ ఖాన్ ఇంటి మీదకెళ్లాడు ఎరుషలేం.

అడ్డొచ్చిన మహిళలను చావబాదాడు. నానా బూతులూ తిడుతూ సామానంతా చిందరవందర చేశాడు.

ఆ ప్రాంతమంతా.... కేకలు...దుర్భాషలు...ఏడుపులతో మారుమ్రోగిపోయింది. వెంటనే పోలీసులొచ్చారు. ఖాన్, ఎరూసలేంలను పట్టుకెళ్లారు. సర్పంచ్ ఎంకన్న, ముస్లిం నాయకుడు సలీం వారిరువురికీ బెయిలిచ్చి తమ వెంటబెట్టుకునిమరీ తీసుకొచ్చారు. ఎన్నికలయ్యే వరకు ఇటువంటి సంఘటనలు షరా మామూలే....అంతేకాదు దళితులు, ముస్లిములు ఒకటవకుండా చూడడమే నాయకుల పని.

ఈ తతంగమంతా ఇలాగే నడుస్తుండగానే ఓట్ల తతంగమొచ్చింది. పోలింగ్ డబ్బాలొచ్చాయి. బూతులేర్పడ్డాయి. పోలింగాఫీసర్లూ వచ్చారు. బాలెట్ కట్టలకు చుట్టిన కాగితం ఊడబీకి పక్కన పడేస్తే అది గాలికెగిరొచ్చింది. బూత్ బయటే నిల్చుని తతంగాన్నంతటినీ తన పథకం ప్రకారం నడిపిస్తున్న సర్పంచ్ ఎంకన్న ముఖానికి తగిలింది. ఏం కాగితమా అని చూశాడు. అది మూడోతరగతి తెలుగు పుస్తకంలోని పేజీల ప్రెస్ వేస్ట్ ఫారం. దానిమీద "పందేనుగుల్ని తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలింది" అని ఉంది. ❀

ప్పెట్ ఇంటర్వ్యూ

ఎన్నికల గణితం

సింధు

జ్వరం నుంచి కోలుకున్న విక్రమార్కుడు ఒంట్లో ఓపిక లేకున్నా నెత్తికి కిరీటం, నడుముకు కరవాలం తగిలించుకుని (రాజుకదా!) భారంగానే వాటిని మోస్తూ స్మశానానికేసి నడవసాగాడు. అసలే జ్వరంతో పీక్కుపోయిన ఆ ముఖంలో అంతుచిక్కని ఆందోళన వ్యక్తమవుతోంది. "రెండూ ప్లస్ రెండు నాలుగే అవుతాయి. రెండూ ఇంటూ రెండూ నాలుగే అవుతాయి. రెండూ మైనస్ రెండు అయినా, రెండూ డివైడెడ్‌బై రెండూ అయినా పది కావే... రెండు ప్లస్ రెండు నాలుగు కాదు.. పదికావచ్చు.. సున్నా కూడా కావచ్చు.. అని చంద్రబాబు నాయుడెలా లెక్క గట్టాడబ్బా!" మెదడును తొలిచేస్తున్న ఆలోచనతో స్మశానంలోని జమ్మిచెట్టును చేరాడు. ఆయన రాకను గుర్తించి భేతాళుడే ఆయన భుజమ్మీదకు మారాడు. అయినా విక్రమార్కుడా విషయాన్ని గుర్తించలేదు. చేతులు తిప్పుతూ వేళ్ళతో లెక్కలేయడాన్ని విక్రమార్కుడు ఆపలేదు. 'ఏంటీ! జ్వరంలో రాజుకేమైనా మతి చలించిందా?' భేతాళుడు మనసులో మాటను బయటకు కక్కకుండా "ఏంటి రాజా! నీ చేతుల తిప్పుడు అంతరార్థమేమిటో..." భేతాళుడి మాటలు పూర్తికాకుండానే విక్రమార్కుడు "ఏముంది భేతాళా! మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన రాజకీయగణితమే బోధపడలేదు." అనగానే "అదా! నీ సందేహం. అయితే పద ఆయన్నే ఇంటర్వ్యూ చేసి అనుమానం నివృత్తి చేసుకుందువు." భేతాళుని మాటలతో విక్రమార్కుడు బివి (భేతాళ, విక్రమార్క) టివి విలేకరిగా, భేతాళుడు కెమెరా మెన్‌గా చంద్రబాబు ఎదుట ప్రత్యక్షమయ్యారు. పాత ముఖాలే కనుక నేరుగా ఇంటర్వ్యూ మొదలు పెట్టారు.

<u>వి.మార్క్:</u> సార్ మొన్న మీరు చెప్పిన రాజకీయ గణితం..

<u>బాబు:</u> ఓ అదా! (చిరునవ్వు చిందుతూ) నిజమే కదా! 99 ఎన్నికల్లో బిజెపితో మేం కలిస్తే కాంగ్రెస్సూ, వామపక్షాలూ మట్టికొట్టుకుపోయాయి. కేంద్రంలో 20కి పైగా పార్టీలతో ఎన్డీయే ఏర్పడితే అక్కడా కాంగ్రెస్ ఓడిపోయిందని తెలియజేసుకుంటున్నాను.

<u>వి.మార్క్:</u> మరి 2004 ఎన్నికల్లో ఇవే కలయికలున్నా...

<u>బాబు:</u> "కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో మేమూ ఓడిపోయాం. అదే రాజకీయ గణితమంటున్నాను.

<u>వి.మార్క్:</u> మరి మీరు బిజెపితో కలిసి గతంలో రెండుగా ఉన్నారు. ఇప్పుడు ఒక్కటే అయ్యారు కదా!

<u>బాబు:</u> అందుకే ఇప్పుడు రాజకీయ గణితం ప్రారంభించానంటున్నాను. రెండూ ప్లస్ రెండుతో గత ఫలితాల్లో మెండూ గుండూ కాగా ఒకటీ ప్లస్ ఒకటి ఏదైనా ఎందుక్కాదంటున్నాను.

<u>వి.మార్క్</u> అదెలా సార్?...బిజెపితో కలిసినా ఏడాదిన్నర క్రితం ఓడిన మీరు.. ఇంతలోనే ఒంటరిగా.. ఎలా..?

<u>బాబు:</u> అందుకేనయ్యా మీరు పాత్రికేయులయ్యారు. మేం రాజకీయ నాయకులమయ్యాం. ఉత్తర తెలంగాణా పర్యటనలో జన నీరాజనం నీకు అర్థంకాలేదా అని అడుతున్నాను.

<u>వి.మార్క్:</u> ఆ..ఆ.. అయితే వారందరూ 'నీ(సా)రా' జనం అని కొందరంటున్నారు సార్!

<u>బాబు:</u> భలే వాడివయ్యా! నువ్వొట్టి పిచ్చి మార్కులాగున్నావు? ఎన్నికల్లో అసలు 'నీ(సా)రా' లేని జనం ఎక్కడున్నారని నేనడుగుతున్నాను. రాజకీయ గణితం అర్థం చేసుకోవడానికి ఇది తొలి అంశమని మనవి చేసుకుంటున్నాను.

<u>వి.మార్క్</u> మరి వైఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి....

<u>బాబు:</u> ముమ్మాటికీ నిజం. అధికారం, డబ్బు, పరోక్ష ఎన్నికలతో ఆయనాపని చేయబోతున్నారు. సిఎం బంధువు కోసం కడపలో ఎస్సీ డివిజన్‌ను ఓసి చేయడం, నెల్లూరు రెండో డివిజన్‌లో జనాభాను మించిన ఓటర్ల సంఖ్య పెరగడం - ఇవన్నీ ఆయన అధికార దుర్వినియోగానికి తార్కాణాలంటున్నాను.

<u>వి.మార్క్:</u> అబ్బ! ఈ తరహా వాటినెంత బాగా అర్థం చేసుకున్నారు సార్

<u>బాబు:</u> తొమ్మిదేళ్ళు సిఎంగా ఉన్నాను. ఇవన్నీ తెలుసుకాబట్టే మామ బతికుండగానే అధికారం చేపట్టాను. 99 ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించాను.

<u>వి.మార్క్:</u> మరిప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉండి గెలవడమెలాగో...

<u>బాబు:</u> ('ఆ మాత్రం అర్థం చేసుకోలేవా పిచ్చోడా' అన్నట్టు ఓ వెర్రి నవ్వు నవ్వి) సిఎం అయ్యాక వై.ఎస్ నా విధానాల్ని కాపీ కొడితే... ప్రతిపక్షంలో ఆయన చేసిన పనిని నేను కాపీ కొట్టలేనా? పెనుకొండ ఉప ఎన్నికలో.. పరిటాల గురించి ఎవరేమన్నా..ఆయన భార్యనే బరిలోనిలిపి ప్రజాస్వామ్యాన్ని బతికించినట్టు..

<u>వి.మార్క్:</u> అంటే ఫ్యాక్షనిజాన్ని బతికించి అయినా సింపతీ సాధించినట్టు...

<u>బాబు:</u> ఇవన్నీ రాజకీయ గణితంలో రెండో అంశమని మనవి చేసుకుంటున్నాను.

<u>వి.మార్క్:</u> కాంగ్రెసోళ్ళు రిగ్గింగ్ చేసైనా గెలవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారూ..

<u>బాబు:</u> చేసినా, చేయకపోయినా అలా అనాలంటున్నాను. అప్పుడే మేం యథేచ్ఛగా చేసుకున్నా ఎవరూ మమ్ములను తప్పుపట్టరు.

<u>వి.మార్క్:</u> ఇది రాజకీయ గణితంలో మూడో అంశమని అర్థమైంది సార్. అంటే ఏ సూత్రాలకూ.. ఏ నీతి నియమాలకూ అందనిది రాజకీయ గణితమన్నమాట.

<u>బాబు:</u> అంత పచ్చిగా మాట్లాడకండి. విషయం అదే అయినా హుందాగా మాట్లాడండి. అప్పుడే మీరు రాజకీయవేత్తల్లో కలవగలిగే జర్నలిస్టులవుతారు.

ఈ సంభాషణ జరుగుతుండగానే బివిటివి ఛానల్‌లో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు ఇంటర్వ్యూ ప్రసారమౌతోంది. "ఈ ఎన్నికల్లో స్వపరిపాలన-సుపరిపాలన నినాదంతో మేం పోటీ చేస్తున్నాం. మున్సిపాలిటీలకు నిధులు, అధికారాలు ఇవ్వాలనే ప్రతినిధులను ఎన్నుకుంటారో? లక్షలు ఖర్చు చేసి కోట్ల రూపాయల కాంట్రాక్టు పొందే వారిని ఎన్నుకుంటారో తేల్చుకోండి. వచ్చిన నిధులు మురికివాడల్లో సౌకర్యాలు అభివృద్ధిచేయడానికి వినియోగించే వారు కావాలో, నగర సుందరీకరణ పేరిట మురికి వాడలను నిర్లక్ష్యంచేసి పార్కులు, రోడ్లపై ఖర్చు చేసే వారు కావాలో తేల్చుకుని ఓటు చేయండి." ఎన్నికల ప్రాధాన్యతను వివరించాక "ఆర్టీసీ పరిరక్షణ కోసం పోరాటాన్ని మేం బలపరుస్తున్నాం. వారికి అండగా నిలుస్తాం..."

ఈ ఇంటర్వ్యూ సాగుతుండగానే భేతాళుడు, విక్రమార్కుడు అదృశ్యమై అసలు రూపాల్లోకి ప్రవేశించారు. "ఏమర్థమైంది రాజా!" అని భేతాళుడు అడగకముందే "ఓహో! కుళ్ళు రాజకీయాలు గణితానికి భిన్నంగా ఉంటాయి. మంచి రాజకీయాలు గణితం పరిధిలోనూ, అవి ప్రజాదృష్టితోనూ ఉన్నాయన్నమాట" అని విక్రమార్కుడనడంతో ఆయన నుంచి సమాధానం రాబట్టే అవకాశం భేతాళుడు కోల్పోయాడు.

తెంగ్లీష్

డా.జెపి.వైద్య

బస్ స్టాండులో బస్సులు హడావుడిగా వస్తున్నాయి.

తమ తమ కిష్టమైన నిర్దిష్ట స్థానాల దగ్గర వచ్చి నిలబడి పోతున్నాయి.

బస్సులు వచ్చీ రాగానే గోలగోలగా, హడావుడిగావడ్లు ప్రయాణికులు పోటీపడి పరిగెత్తుతున్నారు.

లగేజ్ లేనివాళ్లు 'మిల్కాసింగ్ లాగో- పిటి.ఉష లాగో చెంగుచెంగున పరుగెత్తి లోపలకు దూరిపోయారు.

'మిల్కాసింగ్'లు కాని 'వజన్‌దార్ హెవ్వీ వెయిట్ గజాకారులు ఇబ్బందిగా కదులుతూ-భారీ కాయాన్ని మెల్లమెల్లగా కదిలిస్తూ బస్సు దరిదాపుల్లో చేరుకునే సరికి బస్సు కదలసాగింది.

'రోకో! రోకో ఆగండి...ఆగండి... వస్తున్నరు... వస్తున్నరురా' అని బస్సు లోపలి వాళ్లు...బయటి వాళ్లు గోలగోలగా అరవటం మొదలు పెట్టారు.

చురుకైన వాళ్లూ, లేట్ కమ్మర్స్ కొంతమంది తెలివిగా కిటికీల దగ్గర చేరుకుని...' ఏమండీ... ఖాళీ ఉందా మీ పక్కన...సీటాపుండ్రి...ప్లీజ్..' అని కర్చీఫ్‌నో... పేపర్నో...ఇవ్వసాగారు.

వాళ్లను చూస్తే 'వాలీబాల్ హిట్టర్ లేదా...బాస్కెట్ బాల్ ఆటగాళ్లో జ్ఞాపకం రాక తప్పదు. కిటికీలోంచి 'రుమాలు' అందుకున్న శాల్తీ- ఆ సదరు 'రుమాలు' రంగు, రుచి(!), వాసన, చూసి విచిత్రంగా మొహంపెట్టి, పక్కన పడేయసాగారు.

ఆ రుమాలు కూడా ఒళ్లు మండినట్లు అటు ఆ సదరు శాల్తీ చేతుల్లో ఇమడకా... ఇటు సీట్లోనూ కుదురుగా కూర్చోలేక, హాయిగా జారి రెండు సీట్ల నడుమ కిందకి పడిపోయింది. పేపర్ను అందుకున్న 'సారు వారు' సీట్ ఆపడం మరిచిపోయి సదరు పేపరును చదవడానికి తెరిచి...క్షణంలో పేపర్లోని వార్తలో మునిగిపోయారు.

రుమాలు వారు, పేపరు వారు రద్దీని చీల్చి చెండాడి లోపలికి దూరారు.

మనం 'రుమాలు' ఎవరికిచ్చాం... పేపరును ఎవరికిచ్చాం... అన్నది గమనించి ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభించారు.

“ఇదీ మా సీటండీ”...

“ మీ సీట్ ఎలా అవుతుంది. ఇది ఆర్టీసీ వాళ్లది...!”

“ఓహో.. జోకా! ఏడ్చినట్లుంది...! ఇది నా సీటే...కర్చీఫ్ ఇచ్చాను ఆ సార్‌కు...!”

సడన్ “బ్రేక్”...
తెలుగుటూ...ఇంగ్లీషుటూ....

“ఏదీ కర్చీఫ్...!”

“ఏదీ !”

“అయ్యా! మీరు లేవండి. ఇది నా సీటే... పేపరు ఇచ్చాను గదా సీట్ ఆపడానికి...”!

“పేపరుతో... దాని బరువుతో సీట్ ఆగుతుందా”...!

బస్సులో అంతా గోలగోల....

పైన చేతులు అందక...కండువా వేసి దానికి ఊగుతూ...బస్సు కుదుపులకు ముందూ వెనక్కి, పక్కలకు, వెరసి- అన్ని దిశల్లోనూ తూగీ, అందరి శాపనార్థాలు తిని, కండువా తీసేసి, ఆధారానికి ఏమీ అందక.. పక్కాయన చేతి పట్టుకున్నారు యమ గండంగా తెలుగు సార్ వారు... ఆ సదరు చేతి ఓనర్ గట్టిగా ఓ దులుపు దులిపారు....

'వాట్ నాన్సెన్స్.. వై హోల్డింగ్ మై ఆర్మ్..'! అన్నారు కోపంగా...

'మరి.. ఏం పట్టుకోమంటారు....' ఇబ్బందిగా అడిగారు తెలుగు సారు..

“మార్నింగ్ జోకా! డర్టీ జోక్! కీప్ బ్యాలెన్స్'....

బస్సులో గొడవలకు కారణాలు ఏముంటాయి...? జీవితంలోనైతే 'రోటీ'...'కపడా'...ఔర్...'మకాన్'...

బస్సులో ఒక్కటే ప్రాబ్లమ్...సీట్'....'బైటనేకో థోడీసీ జగా..అంతే!

'అయ్యా! కాస్త తప్పుకుంటారా...' ఎవరో అర్తనాదం చేసారు.

'చీరం హ్యాపీ జడ ః శూర...' అని ఏదో అనబోయారు తె.సా.

“ స్టాప్! వాట్ చీరా? వాట్ హ్యాపీ? వాట్ శూరా? ఆఁ! వాట్ నాన్సెన్స్...యూ! ఫస్ట్ యూ లీవ్ మై ఆర్మ్...' అరే! వాటీజ్ దిస్...! ఆర్మ్ వదులు అంటే ప్యాంట్ హోల్డింగ్? బెల్ట్ క్యాంచింగ్... ఇఫ్ పర్స్ గోస్...యూ గోటు జైల్... బి కేర్ ఫుల్...! లీవ్ మి ఐ సే...!”

–' నాయనా...! చీరలూ... సంతోషం.... జడలూ... శూరులూ కాదు నాయనా....! మహాభారతంలో శ్లోకం నాయనా? అది...బుద్ధి మందగించిన వారు ఎన్నాళ్లు పండిత సేవ చేసినా... తిను బండారాల రుచిని స్వంతం చేసుకోలేని 'చమ్చా'ల్లాగే ఉండిపోతారు...అని ఆ శ్లోకం అర్థం నాయనా....” అని ఏదో చెప్పబోయారు తె.సా..

'చమ్చా! హౌ డేర్ యూ కాల్ మీ చమ్చా! అండ్ హూ ఈజ్ మంద బుద్ధీ...! మీ? ! యూ ఆర్ మందబుద్ధి...యూ షుడ్ హ్యావ్ రిజర్వ్‌డ్ ది సీట్...! ఆఁ..! అగైన్ హోల్డింగ్ మై బెల్ట్...'! అరే! లీవ్ ఇట్...! యూ లీవ్ మై బెల్ట్...ప్యాంట్ గోస్ డౌన్...' అన్న గొడవ గురించి బస్సులో అందరూ కులాసా కార్యక్రమంలా ఇంతింత చెవులు చేసి విని ఆనందించసాగారు.

ఇవన్నీ తెలియని...తెలియడానికి ఏ మాత్రం వీలులేని డ్రైవర్ ముందున్న 'ముందు'ను తప్పించడానికి 'సడెన్ బ్రేక్' వేశాడు... ఆ 'ఝట్కా'కు తూలి...పట్టువదిలి తె.సా. గారు ఓవైపు, ప్యాంట్ వదులై ఇంగ్లీష్ వారు మరోవైపు తూలి పడ్డారు.

ఆ దెబ్బకు 'బాధితులు'-భాషా...భావ... తారతమ్యం లేకుండా ఏకబిగిన అరిచారు.

“ఓర్నీ యవ్వ! దూలం వడ్డట్లు వడ్డరు... దిమాగ్ లేదవురా! మీదనో...కిందనో...పక్కనో ఏదన్న పట్టుకో రాదురా...? థూ...థూ...!

బొక్కలు విరిగేటట్టే వడ్డరు...!నీయవ్వ...పడ్తే పడ్డరు...! ఇగ లెవ్వండ్రి...!ఆఁ!”..



ఓ ఊరి కథ

చాగలమర్రి పూర్వపు పేరు త్యాగాలమర్రి. ఆ పేరు కాలానుగుణంగా త్యాగాలమ్మ.. చాగాలమ్మ.. 'చాగాలమ్మ మర్రి'గా మారి చాగలమర్రి అయింది.

దోనేపాల్

త్యాగాలమర్రే ఈ చాగలమర్రి

ప్రస్తుతం మండల కేంద్రంగా ఉండే చాగలమర్రి కర్నూలు-కడప జిల్లాలకు సరిహద్దులో ఉంది.

ఒకనాటి స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజును వంచించి చంపిన బాస్టియన్ దొర కర్నూలు - కడప ప్రాంతాలకు కలెక్టర్‌గా ఉండేవాడు. ఆ సమయంలో ఆ చుట్టుపక్కల తిరుగు బాటుదారులు చాలా మందిని చాగలమర్రి ప్రాంతంలోని చెట్టుకొమ్మలకే ఉరి తీయించారు. ఆనాటి మౌనత్యాగాలకు ఈ నాటి నిశ్శబ్ద సాక్షి చాగలమర్రి. ప్రొద్దుటూరు తాలూకాలోని చింతలచెట్టు గ్రామంలో కుందురు (కుమాద్వతి) వక్కిలారు(పకుళావది) భవనాశి నదులు ప్రవహిస్తున్నాయి. క్రీస్తుశకం 1424-1503 మధ్యకాలంలో శ్రీ వెంకటేశ్వరునిపై 32.000 సంకీర్తనలు చేసిన ఆంధ్రపదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు దేశసంచారం చేస్తూ చాగలమర్రి చెన్న కేశవాలయాన్ని దర్శించారు. చాగలమర్రి చెన్నకేశవా! అనే మకుటంలో ఒక సంకీర్తన రాశారు. ఈ చెన్న కేశవాలయం నమూనా ఉత్సవ విగ్రహాలు నమూనాలు తిరుమలలోని మ్యూజియంలో ఈ రోజుకూ చూడొచ్చు. విజయనగరం పాలించిన ఆరవీటి వంశస్తుల పరిపాలనా పద్ధతులను పరిపాలిస్తే రాజ్యానికి మూలం గ్రామం, కొన్ని గ్రామాలను కలిపి స్థలాలుగానూ, కొన్ని రాజ్యాలుగానూ విభజించినట్లు తెలుస్తోంది. గండికోట సీమ, చాగలమర్రి సీమలుగా విభజించినట్లుగా ఆధారాలున్నాయి.

ఊరివాళ్ళు కొలిచే చాగలమ్మ

ప్రధాన కలెక్టరును నియమించింది ఆయన పర్యవేక్షణలో నలుగురు సబ్ కలెక్టర్లు పనిచేశారు. కంభం సబ్‌కలెక్టర్‌గా రావన్‌షా రాయలసీమ ఏరియా కమాండర్‌గా మేజర్ జనరల్ గార్డ్ కాంబెల్ నియమితులయ్యారు. 1802 మార్చి 20న థామస్ మన్రో సమర్పించిన మెమోరాండం ప్రకారం సీడెడ్ జిల్లాలో 80 మంది పాలెగాళ్లుండేవారు. అందులో 18మంది కర్నూలు జిల్లావారు. బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటు లేవదీశాడు నాన్యం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1905 బెంగాల్ విభజన అనంతరం స్వదేశీ ఉద్యమం, హోం రూల్ ఉద్యమం 1920లో జరిగిన సహాయ నిరాకరణోద్యమం విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో చాగలమర్రి వాసులు పాలుపంచుకున్నారు. 1940లో గాంధీ నాయకత్వంలో జరిగిన సత్యాగ్రహంలో చాగలమర్రి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్‌కె.ఎం మద్దూరు. శివాలయం వద్ద మరొక సమరయోధుడు బండారు నీలన్న పాల్గొని అరెస్టయ్యారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలోనూ స్థానిక నాయకులు అధికంగా పాల్గొన్నారు. గాంధీజీ తన భార్య కస్తూరితో కలిసి ఖద్దరు ఉద్యమం ప్రచారంలో భాగంగా కడపజిల్లాలో పర్యటిస్తూ ప్రొద్దుటూరు నుండి చాగలమర్రి చేరుకున్నారు. చాగలమర్రి కేరళ ఆస్పత్రిలోని ముందుగదిలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఊరేగింపుగా వచ్చిన గాంధీజీ అమ్మవారిశాల వెనుకభాగాన కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఖద్దరు ఉద్యమం కోసం విరివిగా విరాళాలిచ్చి చాగలమర్రి వాసులు తమ దానగుణాన్ని చాటుకున్నారు. ❀



అవీ... ఇవీ

28 కోట్ల డాలర్ల పెనాల్టీ వేసిన బొమ్మ

ముప్పై సంవత్సరాలనాడు కొనుగోలు చేసిన పికాసో చిత్రం 'ఉమన్ ఇన్ వైట్' తనకు 65లక్షల డాలర్ల పెనాల్టీ విధించిందని చికాగోకు చెందిన పురాతన కళాఖండాల అభిమాని మార్లిన్ అసదర్ఫ్ గగ్గోలు పెడుతున్నాడు. అరవై అయిదు వంద మిలియన్లు నిజంగా చెల్లించాలి, ఇబ్బందుల్లో ఉన్నాం గనుక ఇంతటితో సరిపెడుతున్నామని ఆ చిత్ర వారసులు దయతల్చారు. ఇదేంటో ఆసక్తిగా ఉంది కదూ ! ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో 1922లో పైన పేర్కొన్న పేరుగల బొమ్మను ఆయిల్ పెయింటింగ్ చేశారు. దానిని బెర్లిన్‌లోని రాబర్ట్, కార్లోటా అనే దంపతులు 1926లో కొనుగోలు చేశారు. జర్మన్ నాజీలు యూదుల నివాసాలు, వ్యాపార వాణిజ్య సంస్థలపై దాడులు ప్రారంభించటంతో 1938 నవంబరు నెలలో కార్లోటా తన కుమార్తెతో కలిసి ప్రాణాలు కాపాడుకొనేందుకు బెర్లిన్ నుండి వెళ్లిపోయింది. తన వద్ద ఉన్న పికాసో చిత్రాన్ని పారిస్‌లోని వ్యాపారి జస్టిన్‌కు పంపింది. అయితే నాజీలు పారిస్‌పై కూడా దాడి చేసినపుడు జరిపిన లూటీలలో ఈ చిత్రాన్ని కూడా తీసుకుపోయారు. అప్పటినుండి కార్లోటా ఆ చిత్రం కోసం 1994లో ఆమె మరణించేవరకు వెతుకుతూనే ఉంది. ఈ చిత్రాన్ని ప్రభుత్వం 1947లో అపహరించబడిన కళాఖండాల జాబితాలో చేర్చింది. లండన్‌లోని రిజిస్ట్రార్ వద్ద అది నమోదైంది. అపహరణకు గురైందని అంగీకరించిన జర్మనీ ప్రభుత్వం 1969లో కార్లోటాకు పరిహారంగా లక్ష మార్కులను చెల్లించింది. ఈ చిత్రాన్ని అల్స్‌డార్ఫ్ 1975లో కొనుగోలు చేశారు. దానిని2001లో కాలిఫోర్నియా వ్యాపారి ద్వారా ఫ్రాన్స్‌లోని ఒక కొనుగోలుదారుకు అమ్మ చూపారు. పారిస్ వ్యాపారి అది నిజమైనదా నకిలీదా తెలపమని లండన్ సంస్థకు రాశారు. ఆ విధంగా ఈ చిత్రంగురించి వెల్లడైంది. చివరకు కోర్టుకు ఎక్కింది. అల్స్‌డార్ఫ్ వాదనలు వీగిపోతాయనిపించడంతో రాజీకి వచ్చి కోర్టు వెలుపల పరిహారం కేసును పరిష్కరించుకున్నారు.

-ఎంకెఆర్



అంతర్నేత్రాలు

ఒక అభద్రత నడుమ
అనేకనేక అనుమానాలు
అసూయ
నిట్టూర్పులు

మనుషులు గడ్డ కడుతున్న సందర్భం
కన్నీళ్ల విషవలయాలు
మాటకు మనసుకు
అతకుడు పడని సందిగ్ధావస్థ
కురువని మబ్బు తునకలు

నిజాయితీ....
నిలవని వాగ్దానాల కుంపట్లు
చూపును మోయలేక
బరువెక్కుతున్న కనురెప్పలు
గుండెను తెలిక పరుచుకుంటున్న
అంతర్ నేత్రాలు !

కాకపోతే ఆ అంతర్నేత్రం
తెరుచుకోవటమే
నేటి ఛానళ్ల, విష సంస్కృతీ
పద్మవ్యూహంలో చేయాల్సింది

- ఓగురు అయిలయ్య

విజ్ఞాన వీచిక

పిల్లల్లో స్థూలకాయం

ఎస్. వెంకట్రావు

భారత్ పేద దేశం. పౌష్టికాహార సమస్యనెదుర్కొంటున్న దేశం. నూటికి యాభైమందికి పైగా ప్రజలు సరైన పౌష్టికాహారం లేక బాధపడుతున్నారు. పిల్లల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది...ఇదంతా వాస్తవమే. కాని శరీరంలో కొవ్వు శాతం ఎక్కువై స్థూలకాయంతో బాధపడుతున్న పిల్లల సంఖ్యకూడా మన దేశంలో రోజురోజుకూ పెరిగిపోతోంది...ఇది మరో వాస్తవం. మధ్యతరగతి ప్రజల ఆహార అలవాట్లలో వస్తున్న మార్పులు, టీవి, కంప్యూటర్‌ల విస్తరణ, జీవనవిధానంలో కొత్త పోకడలు...పిల్లల్లో స్థూలకాయం వ్యాపించడానికి కారణం. స్థూలకాయం పిల్లల్లో అనేక రకాల సామాజిక, మానసిక, శారీరక సమస్యలను సృష్టిస్తోంది, వారిని అనేక వ్యాధుల భారిన పడేస్తోంది. స్థూలకాయం ఒక అంటువ్యాధిలా వ్యాపిస్తోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీన్ని అరికట్టకపోతే రానున్న కాలంలో పెద్ద సామాజిక సంక్షోభానికి దారితీస్తుందని కూడా చెబుతున్నారు.

మా 'లావు' అమెరికా

అణుబాంబులు, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తికి కారణమైన అమెరికా దేశమే ఈ స్థూలకాయం వ్యాప్తికి కారణం. అమెరికా సమాజంలో తలెత్తిన కొత్త సంస్కృతి పెద్దల్లోనూ, పిల్లల్లోనూ స్థూలకాయం అనే 'వ్యాధి'ని సృష్టించింది. ప్రపంచీకరణ యుగంలో అమెరికా సంస్కృతితోబాటే ఈ స్థూలకాయం కూడా మన దేశంతో సహా ప్రపంచంలోని అన్ని దేశాలకూ వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాపితంగా నేడు 100 కోట్ల మంది ప్రజలు, ఉండాల్సిన దానికన్నా అధికంగా బరువున్నారు. వారిలో 30 కోట్ల మంది స్థూలకాయులు. అమెరికాలో స్థూలకాయులు విపరీతంగా పెరిగిపోతున్నారు. 1976 తరువాత అక్కడ ఊబకాయుల సంఖ్య 50 శాతం పెరిగిందని ఒక సర్వే తెలపింది. అక్కడ పిల్లలు, టీనేజ్‌లోకి వచ్చిన యువకుల్లో 25శాతం వరకు స్థూలకా యంతో బాధపడుతున్నారని అది తెలిపింది.

స్థూలకాయం ఉన్న పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కొంటారు. పిల్లల్తో హైపర్ టెన్షన్, మధుమే హవ్యాధి రావడం, గుండె సంబంధ వ్యాధులకు దారితీయడం వంటి ప్రమాదాలు ఏర్పడతాయి. అంతేకాదు శరీరం బరువు పెరగడం వల్ల కీళ్ల నొప్పులు వస్తాయి. ఇవన్నీ శారీరక బాధలు. స్థూలకాయం ఉన్న పిల్లలు మానసికంగా న్యూనతాభావం పొందుతారు. ఇతర పిల్లల్లో వెంటనే కలవరు. టీనేజ్ పిల్లల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పిల్లల్లో శారీరక సమస్యలకన్నా మానసిక సమస్యలే ప్రధానంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

స్థూలకాయానికి ప్రధాన కారణాలు మూడు: ఆహార సంభంధమైనవి, కుటుంబ–సామాజిక సంబంధమైనవి, శరీర ధర్మానికి సంబంధించినవి.

ఆహార సంబంధ కారణాలు

అమెరికా సంస్కృతి భారత్ వంటి దేశాల్లో వ్యాపించడం పిల్లల్లో స్థూలకాయానికి కారణమవుతోంది. పౌష్టిక విలువలు లేని ప్యాక్‌డ్ ఫుడ్ తినడం, డ్రింకులు తాగడం ఎక్కువైంది. విటమిన్లు, ఐరన్, కాల్షియం వంటివి లేకపోయినా ఈ ఆహార పదార్థాల్లో కొవ్వు, తీపి ఎక్కువగా ఉంటుంది. వేఫర్లు, చాకొలేట్లు, క్రంచీలు, నమ్కీన్స్, కుర్‌కురే, బర్గర్, పిజ్జాలు, నూడుల్స్ వగైరాల అమ్మకాలు పెరిగాయి. పిల్లలు అన్నం తినకుండా వీటిని అధికంగా తినడం, కోకా కోలా, పెప్సీవంటి డ్రింకులు తాగడం శరీరంలో కొవ్వు పెరగడానికి కారణమవుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో ఇవీ మరీ ఎక్కువగా దొరుకుతున్నాయి. విదేశీ సంస్కృతి మోజులో పెద్దలు ఈ ఆహారాన్ని ప్రోత్సహిస్తున్నారు. పిల్లలకు పోకెట్ ఇవ్వడం వల్ల భోజనం తగ్గించి ఇవి ఎక్కువగా తింటారు. జరుగుతోంది. అమెరికాలో స్థూలకాయానికి ఈ 'జంక్ ఫుడ్' ప్రధాన కారణమని నిపుణులు తేల్చారు. భారత్‌లోనూ ఈ 'జంక్ ఫుడ్' సంస్కృతి విస్తరిస్తున్నకొద్దీ స్థూలకాయం కూడా విస్తరిస్తోంది. వీటితో బాటు పార్టీలు, డైనింగ్ ఔట్స్, పాఠశాలల్లో పుట్టిన రోజు పేరుతో స్వీట్లు, పార్టీలు ఏర్పాటు వంటి వన్నీ స్థూలకాయానికి కారణమవుతున్నాయి.



కుటుంబ–సామాజిక సంబంధమైన కారణాలు

అంకుల్ చిప్స్ తింటూ టీవి చూడ్డం, కోక్ తాగుతూ టీవి చూడ్డం...ఇది కూడా పశ్చిమదేశాలనుండి కొన్ని తెచ్చుకున్న సంస్కృతే. టీవి చూడ్డం తప్పుకాదు కాని టీవి ఎడిక్షన్ అనేది పిల్లలో పెరిగిపోయింది. ఆటపాటలకు వారు దూరమైపోతున్నారు. శారీరక శ్రమ లేకుండా తినడం, టీవి చూడ్డం అనేది పిల్లల్లో స్థూలకాయానికి పెద్ద కారణమని 1985లో డీట్జ్, గోర్ట్‌మేకర్‌లు నిర్వహించిన సర్వేలో తేలింది. పాఠశాల తరువాత పిల్లలు పుస్తకాలకో, టీవికో అతుక్కుపోవడాన్ని నివారించకపోతే మన దేశంలోని మధ్యతరగతి పిల్లల్లో స్థూలకాయం ప్రమాదం అమెరికాను మించిపోతుంది. జంక్ ఫుడ్స్‌ను ఎక్కువ కొలెస్టరాల్ ఉన్న నూనెలతో తయారుచేస్తారు. ఇటువంటి ఆహార పదార్థాలకు పెద్దలు అలవాటు పడ్డంతో బాటు పిల్లలకు కూడా వాటిని నేర్పుతున్నారు. చదువుల పోటీలో ఆటపాటలకు పిల్లలను ప్రోత్సహించడం కరువైపోతోంది. దాంతో వారికి జంక్ ఫుడ్ తినడమే ఒక వినోద కార్యక్రమంగా మారిపోయింది. ఇది కూడా స్థూలకాయానికి కారణం.

శరీర ధర్మానికి సంబంధించిన కారణాలు

తల్లితండ్రుల స్థూలకాయులైతే వారి పిల్లలకు ఇది జన్యుపరంగా సంక్రమించే అవకాశం ఉంది. స్థూలకాయులైన తల్లిదండ్రుల ఆహార అలవాట్లను పిల్లలు అనుకరించడం వల్ల, లేక తల్లితండ్రులే పిల్లలకు అధికంగా తినపెట్టడం వల్ల కూడా స్థూలకాయం వస్తుంది. తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టమైనవి. రోగనిరోధక శక్తి కూడా ఇందులో ఎక్కువ. కాని ఆధునిక యుగంలో తల్లిపాలకు బదులు బిడ్డలకు పోతపాలు పట్టడం ఎక్కువైంది. పోతపాలు సహజంగానే పిల్లలకు అవసరానికి మించి పెట్టడం జరుగుతుంది. అలాగే పిల్లల ఆహారం పేరుతో వస్తున్న ప్రకటనలు చూసి తల్లిదండ్రులు వాటిని బిడ్డలకు పెడుతున్నారు. నిజానికి ఎదిగివచ్చిన పిల్లలకు ఘనాహారాన్ని ఇంట్లో తయారుచేసుకోవడమే ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు.

మొత్తం మీద చూసినప్పుడు పిల్లల్లో స్థూలకాయం పెరగడానికి టీవిల విస్తరణ, వాటిలో అడ్వర్టయిజ్‌మెంట్లు కూడా ఒక ప్రధాన కారణంగా కనిపిస్తుంది. టీవి యాడ్స్‌లో బొద్దుగా ఉండే పిల్లల్ని చూపించి పాలు, పాలపదార్థాలు, పిల్లల ఘనాహారాలను అమ్ముకుంటున్నారు. నిజానికి ఈ ఆహారాలన్నీ పిల్లల్లో స్థూలకాయాన్ని పెంచేవే. అలాగే అంకుల్ చిప్స్, వేఫర్స్, చాక్‌లేట్స్, ఐస్‌క్రీమ్స్, డ్రింక్స్ వంటి వాటికి పిల్లలు అలవాటు పడటానికి టీవి యాడ్స్ కూడా కారణం అవుతున్నాయి.

పిల్లల్లో వచ్చిన స్థూలకాయం వాళ్లు పెద్దవాళ్లు అయ్యేవరకు ఉండాలని లేదు. కాని సాధారణంగా పిల్లల్లో స్థూలకాయం వస్తే పెద్దయ్యాక కూడా ఉంటుందని పరిశీలనలో తేలింది. స్థూలకాయం రాకుండా చూసుకోవడం మంచిది గాని వచ్చిన తరువాత చికిత్స చాలా శ్రమతోనూ, వ్యయంతోనూ కూడుకున్నది. అన్ని సందర్భాల్లో శరీరం నుండి కొవ్వు తొలగించడం సాధ్యం కాదు కూడా. ఆహార అలవాట్లు మార్చడం, వ్యాయామాన్ని, ఆటపాటలను పెంచడం, అధిక కొలెస్టరాల్, తక్కువ పౌష్టికవిలువలు గల 'జంక్ ఫుడ్స్'ను, డ్రింకులను తీసుకోకుండా ఉంచడం...వంటి చర్యల ద్వారా పిల్లల్లో స్థూలకాయం లేకుండా చేయవచ్చు. పెద్దలకన్నా పిల్లల్లో అలవాట్లను మార్చడం తేలిక. ఇందులో కూడా ఒక్కసారిగా ఆహారాన్ని తగ్గించేయడం వంటి చర్యలకు పాల్పడకూడదు. దాని వల్ల ఆరోగ్యానికి మరింత హాని జరుగుతుంది. శరీరంలోకి తీసుకునే ఆహారాన్ని క్రమంగా తగ్గిస్తూ, కాలరీలు ఖర్చయ్యే వ్యాయామాన్ని క్రమంగా పెంచడమే దీనికి సరైన చికిత్స. అంటే వంట్లోకి వెళ్లే ఆహారం కన్నా, ఖర్చయ్యే శక్తి ఎక్కువగా ఉండేట్లు చూసుకోవాలన్న మాట.

కొత్త పుస్తకాలు

తెలుగు వెలుగు

సాహిత్య విమర్శకునిగా అందరికీ సుపరిచితులైన ద్వా.నా.శాస్త్రి పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకుపయోగపడేలా రూపొందించిన పుస్తకం "తెలుగు వెలుగు". తెలుగు సాహిత్యానికి సంబంధించిన 3300పైగా ప్రశ్నలకు, జవాబులు చేరుస్తూ కూర్చిన పుస్తకమిది.

ద్వా.నా.శాస్త్రి మొత్తం 44 విభాగాలుగా ప్రశ్నలను విభజించారు. "జానపద సాహిత్యానికి సంబంధించి 100 ప్రశ్నలతో ఈ క్విజ్ మొదలైంది "నన్నయయుగం" నుండి "దక్షిణాంధ్రయుగం" వరకు ఎనిమిది విభాగాల్లో మొత్తం 500 ప్రశ్నలు రూపొందించారు. "చంపూ పద్ధతి" అంటే ? నన్నయ్య కవితాగుణాలేవి? తిక్కన, నాచన సోమన అలభ్యరచనలేవి? శ్రీనాథుని వివాదాస్పద రచనలేవి ? వంటి ప్రశ్నలాసక్తి రేకెత్తిస్తాయి.



తెలుగు వెలుగు
సాహిత్య క్విజ్‌బుక్
రచన : ద్వా.నా. శాస్త్రి
వెల రూ. 60/-
ప్రతులకు - అన్ని విశాలాంధ్ర పుస్తక విక్రయ కేంద్రాలు

ప్రసిద్ధ వచన కవుల, కవయిత్రుల కవితల్లో సుప్రసిద్ధమైన కొన్ని కవితాపంక్తులను ఏర్చికూర్చడం చాలా ఉపయుక్తం. ఉదాహరణకు "కాళ్లనలా ఎడంచేసే / దీనంగా హీనంగా నీచాతినీచంగా" (కొండేపూడి నిర్మల) "పాలింకి పోవడానికున్నట్లు / మనసింకిపోవడానికి మంత్రాలుంటే ఎంత బావుండు" (పాటిబండ్ల రజని), "పెళ్లంటే పెద్ద శిక్షని/ మొగుడంటే స్వేచ్ఛాభక్షకుడని" (సావిత్రి), "కష్టజీవులం మేం కమ్యూనిస్టులం / ఔనన్నా కాదన్నాం అదే ఇష్టులం" (సుబ్బారావు పాణిగ్రాహి) వంటివి సాహిత్య విద్యార్థులకు బాగా ఉపకరిస్తాయి. "నవలాసాహిత్యం" విభాగంలో 'నవల' అనే శబ్దాన్ని మొదటెవరు వాడారు. హిందీలో నవలనేమంటారు? కందుకూరి నవలనేమన్నారు? తొలి మాండలిక నవలేది? ఆంగ్లప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం నిషేధించిన నవలలేవి? అనే ప్రశ్నల సమాధానాలు తెలుగు నవల పరిణామక్రమాన్నావిష్కరిస్తాయి. ఇంకా కథాసాహిత్యం, వ్యాకరణం, భాషాశాస్త్రం వంటి విభాగాల్లో చేర్చిన ప్రశ్నలు చాలా విషయాలను మనకవగతం చేస్తాయి. తప్పొప్పులు విభాగంలో సాధారణంగా మనం రాసే పదాల్లో దొర్లే తప్పులనిలా వివరించారు ద్వానా శాస్త్రి. సామగి అనే పదానికి సరైన పదం "సామగ్రి" అని, ఔపోసనం పట్టుకు "ఆపోశనం పట్టు", విలేకరికి "లేకరి", భాధకు "బాధ" ఐక్యతకు 'ఐక్యం', షష్ఠిపూర్తికి "షష్టిపూర్తి" అనేవి సరైన పదాలుగా పేర్కొనడం సముచితంగా ఉంది. సాహిత్య పత్రికల గురించిన ప్రశ్నలలో తెలంగాణాలో వచ్చిన పత్రికల ప్రస్తావన లేకపోవడం కొంత లోటే. ఇలా ఈ పుస్తకంలో సాహిత్య కళారంగాల్లో వాడే పదాలకు నిర్వచనాలిచ్చారు. ఏదేమైనా చిన్న ప్రశ్నలకు చిరు జవాబులు చేర్చుతూ చదువరులకు 'సూక్ష్మంలో మోక్షం' అన్నట్లు ఈ ప్రయత్నం హర్షణీయమైనది.

కవర్ పేజీపై ముద్రించినట్లుగా పోటీ పరీక్షల విద్యార్థులకు ఉపయోగపడేదని చెప్పినా సాహిత్యాభిలాషులకిదో హేండ్‌బుక్ వంటిది. ఐ. వెంకట్రావన్నట్లు "ఒక తరం నాటి సంఘటనలను, విశేషాలను సేకరించి అందించే ఓపిక, తీరిక గల ద్వా.నా. శాస్త్రి చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం"

- హెచ్. రమేష్ బాబు

స్వీకారం

కవితా మంజరి
రచన : భమిడిపాటి ప్రసాదరావు
వెల : 20/-, పేజీలు : 52
ప్రతులకు : తుమ్మపాల-531 032
అనకాపల్లి తాలూకా
విశాఖ జిల్లా
ఫోన్ : 221635
సాహితీ వేదిక (రి) అనకాపల్లి

గేయమాలిక
రచన : భమిడిపాటి ప్రసాదరావు
వెల 10/-,
ప్రతులకు : తుమ్మపాల-531 032
అనకాపల్లి తాలూకా, విశాఖ జిల్లా
ఫోన్ : 221635
సాహితీ వేదిక (రి) అనకాపల్లి

చిలీ మరో సెప్టెంబర్ 11

'సెప్టెంబర్ 11' అంటే ప్రతి ఒక్కరికీ ముందుగా గుర్తుకొచ్చేది 2001 సెప్టెంబర్ 11న న్యూయార్క్ నగరంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాదులు చేసిన దాడి. కానీ 1973లో ఖచ్చితంగా అదే రోజు చిలీలో మరో ఘోర దురంతం సంభవించింది. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన సాల్వెడార్ అలెండీ నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వాన్ని అమెరికా ప్రోద్బలంతో పినోచెట్ కూలద్రోసి సైనిక నియంతృత్వాన్ని నెలకొల్పాడు. దేశాన్ని రక్తపుటేరుల్లో ముంచెత్తాడు. సాల్వెడార్ అలెండీ, పాబ్లొ నెరూడాలతో పాటు ఈ ఘోరకలికి ప్రత్యక్ష సాక్షులైన వారు రాసిన వ్యాసాలు, గేయాలు, ప్రసంగాల సంకలనం 'చిలీ, మరో సెప్టెంబర్ 11' హవానాలో జరిగిన సంఘీభావ సభలో అలెండీ త్యాగాన్ని, ధీరత్వాన్ని శ్లాఘిస్తూ క్యూబా నేత ఫైడెల్ కాస్ట్రో ఎంతో ఉత్తేజకరంగా ప్రసంగించారు. అదీ ఈ పుస్తకంలో పొందుపరిచారు.



చిలీ
మరో సెప్టెంబర్ 11
అనువాదం: కె సత్యరంజన్
వెల రూ. 30/-, పేజీలు : 88, బ్రాంచీలు : ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని షాపులలో లభించును.

మొక్కజొన్న రోల్స్

కావలసిన వస్తువులు

ఉడికించిన మొక్కజొన్న గింజలు	:	రెండు కప్పులు
ఉడికించి తురిమిన బంగాళాదుంప	:	ఒక కప్పు
బ్రెడ్ ముక్కలు	:	రెండు
పచ్చి మిరపకాయలు	:	నాలుగు
కొత్తిమీర	:	ఒక కట్ట
గరమ్ మసాలా పొడి	:	ఒక టీ స్పూన్
నిమ్మరసం	:	నాలుగు టీ స్పూన్లు
ఉప్పు	:	తగినంత
కారం	:	పావు టీ స్పూన్
అల్లం ముక్కలు	:	ఒక టీ స్పూన్
నూనె	:	తగినంత

తయారుచేసే విధానం

ఉడికించిన మొక్కజొన్న గింజలను మిక్సీలో వేసి పేస్టులా తయారుచేయాలి. ఇందులో బంగాళాదుంప తురుము వేసి కలపాలి. బ్రెడ్ ముక్కలను నీటిలో వేసి పిండి ఈ మిశ్రమంలో వేయాలి. ఉప్పు, గరమ్ మసాలా, సన్నగా తరిగిన కొత్తిమీర, అల్లం ముక్కలు, కారం, నిమ్మరసం అన్నీ వేసి బాగా ముద్దగా కలపాలి. నూనె కాగిన తరువాత ఈ మిశ్రమాన్ని రోల్స్‌లా చేసి ఎర్రగా కాల్చాలి. మనకు నచ్చిన చట్నీతో తినవచ్చు. మొక్కజొన్నగింజల సీజన్‌లో చేసుకుంటే చాలా బాగుంటాయి.

సగ్గుబియ్యం ఇడ్లీ

కావలసిన వస్తువులు

సగ్గుబియ్యం	:	ఒక కప్పు
మినప్పప్పు	:	అర కప్పు
శనగపప్పు	:	అర కప్పు
బొంబాయి రవ్వ	:	అర కప్పు
ఉప్పు	:	తగినంత
ఆవాలు	:	ఒక టీ స్పూన్
పచ్చిమిర్చి పేస్టు	:	ఒక టీ స్పూన్
కరివేపాకు	:	పది రెబ్బలు
నూనె	:	రెండు టీ స్పూన్లు

తయారుచేసే విధానం

పప్పులు విడివిడిగా నానబెట్టి ఉంచాలి. నాలుగు గంటల తరువాత పప్పులను రుబ్బుకోవాలి. సగ్గుబియ్యం నీళ్ళలో కడిగి అందులో కలపాలి. రవ్వను కూడా ఈ మిశ్రమంలో కలపాలి. ఉదయం ఇడ్లీ వేసుకొనే ముందు నూనె వేడి చేసి తాలింపుచేసి అందులో ఆవాలు, పచ్చిమిర్చి పేస్టు, కరివేపాకు వేసి ఈ మిశ్రమంలో కలపాలి. ఈ పిండిని ఇడ్లీ పాత్రలో పెట్టి ఇడ్లీల మాదిరిగా ఉడికించాలి. మామూలు ఇడ్లీల కన్నా కొంచెం ఎక్కువ సేపు ఉడికించాలి. మనకు నచ్చిన చట్నీతో వేడిగా తినాలి. ఈ ఇడ్లీలు వెరైటీగా ఉంటాయి కనుక పిల్లలకు కూడా బాగా నచ్చుతాయి.



కలంస్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, **బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పేరు: దౌలూరు వినీల
వయసు: 8 సం॥
చదువు: 3వ తరగతి
స్కూలు: శ్రీ చైతన్య విద్యానికేతన్
లక్ష్యం: కంప్యూటర్ ఇంజనీర్ కావడం
హాబీలు: పాటలు పాడడం, పుస్తకాలు చదవడం
చిరునామా: డి.వినీల, డాటరాఫ్ డి.ప్రసాదరావ్ (లెక్చరర్), సాయినగర్, బొబ్బిలి, విజయనగరం.

పేరు: జి.విద్యాధర్
వయసు: 13 సం॥
చదువు: 8వ తరగతి
హాబీలు: ప్రజాశక్తి పేపరు చదవడం, క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
స్కూలు: స్నేహ పబ్లిక్ స్కూల్
చిరునామా: జి.విద్యాధర్, సన్నాఫ్ రమేష్, నెక్కొండ, వరంగల్ -506122.

పేరు: వి.జశ్వంత్ (జోష్, అభి)
వయసు: 10 సం॥
చదువు: 5వ తరగతి
హాబీలు: క్రికెట్, క్యారమ్స్, షటిల్ ఆడడం
స్కూలు: సెయింట్ పాల్స్ లూథర్ స్కూల్
చిరునామా: వి.జశ్వంత్, సన్నాఫ్ వి.రంగయ్య (టీచర్), ఇం.నెం:19-5-59, ఎం.పి.కాలనీ, భద్రాచలం.

పేరు: ఎస్‌కె.రూహి
వయసు: 9 సం॥
చదువు: 4వ తరగతి
హాబీలు: కళల ద్వారా ప్రజలను చైతన్యపరచడం
లక్ష్యం: పేదలకు వైద్యం చేయడం
చిరునామా: ఎస్‌కె.రూహి, డాటరాఫ్ ఎస్‌కె. షుక్కూర్, ఇం.నెం: 5-113, హిల్‌రోడ్, ఆత్మకూరు, నెల్లూరు.

పేరు: కె.స్వర్ణలత
వయసు: 14 సం॥
చదువు: 8వ తరగతి
హాబీలు: టీవీ చూడడం, ప్రజాశక్తి, దీపిక చదవడం, క్యారమ్స్ ఆడడం
చిరునామా: కె.స్వర్ణలత, డాటరాఫ్ కె.ఏసు, రాజీవ్‌నగర్, ఇం.నెం: 77-142-1/ఎ, విజయవాడ.



పేరు: కె.వినోద్‌కుమార్
వయసు: 16 సం॥
చదువు: 10వ తరగతి
హాబీలు: క్రికెట్ ఆడడం, పుస్తకాలు చదవడం
చిరునామా: కె.వినోద్‌కుమార్, సన్నాఫ్ కె.నర్సింగరావు, ఇం.నెం:8-1-175/2, సుందరయ్యనగర్, మంబగూర్, ఖమ్మం.

పేరు: డి.కార్తీక్ రెడ్డి,
వయసు: 15 సం॥
చదువు: 9వ తరగతి
హాబీలు: క్యారమ్స్ ఆడడం
స్కూలు: జివిఆర్ మోడల్ స్కూల్
లక్ష్యం: శాస్త్రవేత్త కావడం
చిరునామా: డి.కార్తీక్ రెడ్డి, జివిఆర్ మోడల్ స్కూల్, వైష్ణవి హోటల్ పక్కన, అశోక్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండ.